VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత ఐదు సంవత్సరాల నుండి నిరంతరాయంగా వెలువడుతున్న
'విభారె' తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ లోని అన్ని జిల్లా కేంద్రాలో
బ్యూరోలు మరియు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
కర్నూలు జిల్లాలోని అన్ని నియోజకవర్గ మరియు
మండలాల వారీగా విలేఖరులు కావలెను
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్,
8143193697, 9440232308

www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
B.A.LL.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 26-04-2023 సంపుటి : 04 సంచిక : 208 పేజీలు : 4 వెల : రూ 3-00

# కేరళలో వందేభారత్ రైలు


## జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని



తిరువనంతపురం,ఏప్రిల్25: కేరళకు కూడా వందేభారత్ భాగ్యం దక్కింది. కేరళలో తొలి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. రైలులోని ఓ కోచ్ లో పాఠశాల విద్యార్థులతో ప్రధాని మోడీ సంభాషించారు. ఈ వందే భారత్ రైలు తిరువనంతపురంనుంచికాసరగోడ్ వరకు ప్రయాణించనుంది. ఈ రైలు కొల్లాం, కొట్టాయం, ఎర్నాకులం, త్రిసూర్, పాలక్కాడ్, పతనంతిట్ట, మలప్పురం, కోజికోడ్, కన్నూర్, కాసరగోడ్ 11 జిల్లాలను కవర్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో కేరళ సీఎం పినరయ్ విజయన్, రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ పాల్గొన్నారు. అంతకుముందు రోడ్ షో నిర్వహించిన ప్రధాని మోడీ కేరళ అభివృద్ధి చెందితే భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ అనేది దేశీయంగా తయారు చేయబడిన సెమీ-హై-స్పీడ్ రైలు. ఈ రైలు అత్యాధునికమైన ప్రయాణీకుల సౌకర్యాలను అందిస్తోంది. ప్రయాణీకులకు వేగవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది. మోడీ కేరళ పర్యటనలో ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. ప్రధాని మోడీపై ఎప్పుడూ విమర్శలు చేసే కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ స్వయంగా ఎయిర్ పోర్టుకు వచ్చి ప్రధాని మోడీకి స్వాగతం పలికారు. మోడీ కూడా ఆయన్ను ఆప్యాయంగా పలకరించారు.

## అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై

# విచారణ వాయిదా



హైదరాబాద్ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ వైఎస్ అవినాష్ రెడ్డి దాఖలు చేసుకున్న పిటిషన్‌పై విచారణను బుధవారానికి తెలంగాణ హైకోర్టు వాయిదావేసింది. ముందుగా ఈ కేసు విచారణ ఉదయం ధర్మాసనం ముందుకు వచ్చింది. అయితే సుప్రీం కోర్టు ఆర్డర్ కాపీ ఇంకా అందలేదని అవినాష్ తరపు లాయర్ కోర్టుకు చెప్పారు. దీంతో ఆర్డర్ కాపీని చూసిన తర్వాతే తుది తీర్పును వెల్లడిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆర్డర్ కాపీ అందిన తర్వాత మధ్యాహ్నం మళ్లీ విచారణ జరిగింది. ఈ సందర్భంగా వాదనలు బుధవారం వింటామని న్యాయమూర్తి .. కేసును వాయిదా వేశారు. గత విచారణలో ఈనెల 25 వరకు అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయొద్దని, తాము చెప్పిన విధంగా అవినాష్‌ను విచారించాలని సీబీఐ అధికారులకు తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అలాగే అవినాష్ మధ్యంతర బెయిల్‌ను తెలంగాణ హైకోర్టు మంజూరు చేసింది. దీనిపై సునీతరెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించగా.. మధ్యంతర బెయిల్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. అలాగే ముందస్తు బెయిల్‌పై హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీం అవకాశం కల్పించింది. ఈ క్రమంలో హైకోర్టులో అవినాష్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరగాల్సి ఉంది. బుధవారం ముందస్తు బెయిల్ వస్తుందా లేదా అన్నదానిపై క్లారిటీ వస్తుంది. మరో వైపు అవినాష్ రెడ్డి సుప్రీంకోర్టు తన మధ్యంతర బెయిల్ ను కొట్టి వేసిన తర్వాత హైదరాబాద్ ఇంటి నుంచి వెళ్లిపోయారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన పులివెందుల చేరుకున్నారు. అనుచరులతో కీలక సమావేశాలు నిర్వహించనున్నట్లుగా వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ప్రజాదర్బార్ కూడా నిర్వహిస్తారని ఆయన అనుచరులు చెబుతున్నారు. సీబీఐ అరెస్ట్ చేస్తే ఎలాంటి వ్యూహం అవలంభించాలన్నదానిపై అవినాష్ రెడ్డి చర్చలు జరిపే అవకాశం ఉందని చెబుతున్నారు. మరో వైపు సీబీఐ అధికారులు కూడా పులివెందులలోనే ఉన్నారు. పలు కోణాల్లో విచారణ జరుపుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి పలు అంశాలపై సీబీఐ అధికారులు పులివెందులలో విచారణ జరుపుతున్నారు.

# జగదీశ్ శెట్టర్ కచ్చితంగా ఓడిపోతారు: అమిత్ షా



బెంగళూరు: కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి జగదీశ్ శెట్టర్ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా ఓడిపోతారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభిప్రాయ పడ్డారు.కర్ణాటకలోని హుబ్బళ్లి లో మంగళవారం జరిగిన ర్యాలీలో షా మాట్లాడుతూ కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు.జగదీశ్ శెట్టర్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరినంత మాత్రాన భాజపాకు వచ్చిన నష్టం ఏమీ లేదన్నారు. భాజపా కార్యకర్తలంతా ఐక్యంగా ఉన్నారని.. హుబ్బళ్లి ప్రజలు తప్పకుండా కమలాన్ని గెలిపిస్తారని దీమా వ్యక్తం చేశారు. భాజపా సామాన్యుల కోసం పనిచేయదు అని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను ఆయన తోసిపుచ్చారు. ఏటా 56 లక్షల మంది రైతులు ప్రత్యక్ష ప్రయోజన బదిలీల కింద ఒక్కొక్కరు రూ. 10,000 పొందుతున్నారని తెలిపారు. అయితే.. ఇంత మంది రైతులు రెండు, మూడు కుటుంబాలకు చెందినవారని రాహుల్ గాంధీ భావిస్తున్నారా.. అని ఓ ప్రశ్నకు షా బుదులిచ్చారు.కర్ణాటక అభివృద్ధి కోసం మోదీ సర్కారు ఎంతో కృషి చేస్తోందని అమిత్ షా అన్నారు. 2009-2014 కాలంలో మన్మోహన్ సింగ్ సర్కారు రాష్ట్రం కోసం కేవలం రూ. 94,224 కోట్ల నిధులను మాత్రమే కేటాయించిందని.. ఆ తరువాత వచ్చిన మోదీ ప్రభుత్వం ఐదేళ్లలో రూ. 2,26,418 కోట్లను ఇచ్చిందని పేర్కొన్నారు. అంతేకాకుండా గత నాలుగేళ్లలో రాష్ట్రంలో 55 లక్షల ఉద్యోగవకాశాలను కల్పించిందని వెల్లడించారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లామని తెలిపారు. రాష్ట్రంలో చేయబోయే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను గురించి కూడా ప్రస్తావించారు.

## 28న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు.. భూమి పూజరి

విజయవాడ ఆంధ్రుల ఆరాధ్యదైవం, తెలుగుదేశం వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలకు విజయవాడ సిద్ధమవుతోంది. ఈ నెల 28వ తేదీన విజయవాడకు తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్, బాలయ్య రానున్నారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనున్నారు రజనీకాంత్, బాలయ్య, చంద్రబాబు. ఎన్టీఆర్ చారిత్రక ప్రసంగాలతో కూడిన పుస్తకాన్ని విడుదల చేయనున్నారు ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సావనీర్ కమిటీ. కార్యక్రమం నిర్వహించే ప్రాంగణంలో పనులు ప్రారంభిస్తూ భూమి పూజ చేశారు కమిటీ ఛైర్మన్ టీడీ జనార్దన్, టీడీపీ నేతలు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సావనీర్ కమిటీ ఛైర్మన్ టీడీ జనార్దన్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాం.ఈ నెల 28వ తేదీన జరిగే సభకు చంద్రబాబు, రజనీకాంత్, బాలకృష్ణ వస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ప్రసంగాల పుస్తకం ఆవిష్కరిస్తాం అన్నారు.ఎన్టీఆర్ వెబ్ సైట్, సావనీర్ హైదరాబాద్ లో త్వరలోనే ఆవిష్కరిస్తాం అన్నారు. ఎన్టీఆర్ యాప్ ను నారా లోకేష్ ప్రారంభిస్తారు.రామారావు గారికి రామారావుగారే సాటి.సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ ఒక చరిత్ర సృష్టించారు. ఎనిమిది నెలలుగా మా కమిటీ వీటి మీద పని చేసింది. నాజర్ అబ్బాయి బాబ్జీతో ఎన్టీఆర్ చరిత్ర పై బుర్ర కథ. అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఆరోజు ఉంటాయన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో అనూహ్య వాతావరణం..

## వాతావరణ శాఖ హెచ్చరికలు



విశాఖపట్నం: మునుపెన్నడూ లేని విధంగా తెలుగు రాష్ట్రాల్లో అనూహ్యమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఓవైపు పగటిపూట రోకండ్లు పగిలే ఎండ..మరోవైపు విపరీతమైన ఈదురు గాలులు, అకాల వర్షాలు ప్రజల్ని అతలాకుతలం చేస్తున్నాయి. తాజాగా ఇరు రాష్ట్రాలకు వాతావరణ శాఖ మరో హెచ్చరిక జారీ చేసింది.వాతావరణంలో తీవ్ర మార్పులు ఉంటాయని, అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించింది. రాబోయే ఐదురోజుల్లో ఓ మోస్తరు వర్షాలు ఉంటాయని తెలిపింది. అంతేకాదు.. క్యుములో నింబస్ మేఘాల ప్రభావంతో కొన్ని చోట్ల కుండపోత వానలు కురుస్తాయని తెలిపింది. 40-50 కిలోమీటర్ల వేగంతో గాలిదుమారం వీస్తుందని, అలాగే క్రికెట్ బాల్ సైజ్‌లో వడగండ్ల వానకు ఆస్కారం ఉందని హెచ్చరించింది.మరోవైపు పగటి పూట ఉష్ణోగ్రతల్లో సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ పెరుగుదల ఉండొచ్చని అంచనా వేస్తోంది. మొత్తంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేస్తోంది. గాలి విచ్ఛిన్నం, ద్రోణుల ప్రభావంతో వాతావరణంలో ఈ తరహా మార్పులు సంభవిస్తుయని పేర్కొంది వాతావరణ కేంద్రం.

# వైఎస్ షర్మిలకు బెయిల్ మంజూరు



హైదరాబాద్: వైతెపా అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు బెయిల్ మంజూరైంది. ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో ఉన్న ఆమెకు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ నాంపల్లి కోర్టు తీర్పు ఇచ్చింది.రూ.30వేల పూచీకత్తుతో పాటు ఇద్దరి జామీను సమర్పించాలని ఆదేశించింది. విదేశాలకు వెళ్తే కోర్టు అనుమతి తీసుకోవాలని షర్మిలకు న్యాయస్థానం షరతు విధించింది.సోమవారం విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై షర్మిల చేయిచేసుకోవడం వివాదానికి దారితీసింది. ఒక మహిళా కానిస్టేబుల్ చెంపపై కొట్టడంతో పాటు ఒక ఎస్సైని ఆమె వెనక్కి నెట్టారు. పోలీసులు నిలువరిస్తున్నా ఆగకుండా వాహనాన్ని ఆమె డ్రైవర్ ముందుకు పోనివ్వడంతో ఒక కానిస్టేబుల్ కాలిపైకి టైరు ఎక్కింది. బంజారాహిల్స్ పోలీసులు షర్మిలను అదుపులోకి తీసుకొని జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. షర్మిలను నాంపల్లి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి ఆమెకు 14 రోజుల రిమాండ్ విధించారు. తాజాగా బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. షర్మిలకు బెయిల్ మంజూరు చేసింది.

## తిరుమలలో హెలికాప్టర్ల చక్కర్లు..

తిరుపతి: తిరుమలలో హెలికాప్టర్లు చక్కర్లు కొట్టాయి. నో ఫ్లై జోన్ నుంచి మూడు హెలికాప్టర్లు వెళ్లాయి. అయితే ఇవి ఎయిర్‌ఫోర్స్‌కు చెందినవని సమాచారం.కడప నుంచి చెన్నై వెళ్లే సమయంలో తిరుమల మీది నుంచి ప్రయాణించినట్లు తెలుస్తోంది. కానీ ఈ విషయాన్ని ఎయిర్‌ఫోర్స్ అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.మంగళవారం మధ్యాహ్నం ఈ హెలికాప్టర్లు కన్పించాయి. తిరుమల నో ఫ్లైయింగ్ జోన్ అనే విషయం తెలిసిందే. ఈ ప్రాంతంలో విమానాలు, హెలికాప్టర్లు ఎగరకూడదనే నిబంధన ఉంది.

# జగన్‌కు సీఎం పదవితో తృప్తి లేదు..

## ప్రధాని కావాలని ఆశ: ఆదినారాయణ రెడ్డి

ఢిల్లీ: మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య వెనుక పెద్ద కుట్ర ఉందని.. ఈ విషయం కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ)కు తెలుసని భాజపా నేత, మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి అన్నారు.తమపై లేనిపోని అభాండాలు వేస్తున్నారని మండిపడ్డారు. మనిషికి అసంతృప్తి ఉంటే ఎన్ని దారుణాలైనా చేస్తాడన్నారు. సీఎం పదవి వచ్చిందన్న తృప్తి సీఎం జగన్‌కు లేదని.. ప్రధాని పదవి కూడా కావాలని ఆయనకు ఆశ పుట్టిందని ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు."పథకం ప్రకారమే వివేకాను హత్య చేశారు. దీనితో సంబంధమున్న వారంతా బయటకు వస్తారు. హత్య చేసి ఆధారాలు చెరిపేసేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. అరెస్టు చేస్తారన్న భయంతోనే ముందస్తు బెయిల్ కోసం ఎంపీ అవినాష్‌రెడ్డి హైకోర్టుకు వెళ్లారు. సీబీఐ విచారణను ఎందుకు తప్పు పడుతున్నారు? వివేకా హత్య కేసు దర్యాప్తు చేయాలని అమెరికా వెళ్తారా? కోర్టు తీర్పులన్నీ వారికి అనుకూలంగానే రావాలా?" అని ఆదినారాయణ రెడ్డి ప్రశ్నించారు.



# బీసీల తోకలు కత్తిరిస్తానంటూ చంద్రబాబు అవహేళన చేశారు: బీసీ మంత్రులు

తాడేపల్లి: తాడేపల్లిలో మంగళవారం నాయీబ్రాహ్మణ కృతజ&జతాసభ ఏర్పాటు చేశారు. ఈ కార్యాక్రమానికి బీసీ మంత్రులు కొట్టు సత్యనారాయణ, జోగి రమేష్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, నాయీబ్రాహ్మణ సంఘం నేతలు హాజరయ్యారు.సంప్రదాయ వృత్తిదారులకు జగనన్న చేదోడు కింద ప్రతి ఏటా రూ.10 వేల చొప్పున సాయం అందించడం, ఆలయాలలో పనిచేసే వారికి రూ, 20 వేల వేతనం అందిస్తున్నందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్ని ఆలయాల పాలకమండలిలో స్థానం కల్పించడంపై నాయీబ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీసీ మంత్రులు మాట్లాడుతూ.. బీసీలకు సీఎం జగన్ అన్ని విధాల అండగా నిలిచారని తెలిపారు. సుదీర్ఘ పాదయాత్రలో జగన్ బీసీల కష్టాల చూశారని గుర్తు చేశారు. ఆలయాల పాలక మండలిలో నాయీబ్రాహ్మణులు సభ్యులయ్యారని, త్వరలోనే నాయీ బ్రాహ్మణులు సైతం చట్టసభల్లో అడుగుపెడతారని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలోనే చంద్రబాబుకు బీసీలు గుర్తొస్తారని విమర్శించారు. బీసీల తోకలు కత్తిరిస్తానంటూ చంద్రబాబు అవహేళన చేశారని, ఆయనకు బీసీలంటే చిన్నచూపని దుయ్యబట్టారు.



# సంపాదకీయం

బుధవారం 26-04-2023


## ఫోర్త్ వేవ్ టెన్షన్....

దేశంలో కరోనా థర్డ్‌వేవ్ ముగిసి సాధారణ పరిస్థితులు నెలకొంటున్న వేళ మరో వేరియంట్ వణికిస్తోంది. ఫోర్త్‌వేవ్ అంటూ సర్వత్రా భయాందోళనలు వ్యక్తమౌతున్నాయి. ఇటీవల ఢిల్లీ తదితర ప్రాంతాల్లో కరోనా పాజిటివ్ కేసులు పెరగగడం ఆందోళన కలిగిస్తోంది. దేశ వ్యాప్తంగా కరనా కేసుల తీవ్రత కొనసాగుతోంది. కరోనా సబ్ వేరియంట్ కారణంగా కేసులు పెరుగుతున్నట్లు గుర్తించారు. కేసుల సంఖ్య పెరగటం మాత్రం ఆందోళనకు కారణమవుతోంది. కేంద్ర ఆరోగ్య శాఖ ఇప్పటికే పాజిటివ్ కేసులు ఎక్కువగా నమోదవుతున్న రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. గడిచిన 24 గంటల్లో కొత్తగా 12,193కరోనా కేసులు నమోదయ్యాయి. దాంతో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 67,556కి చేరుకుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శనివారం వెల్లడించింది. కరోనా కారణంగా శుక్రవారం 42 మరణాలు గుర్తించారు.అత్యంత ప్రమాదకరమైన వేరియంట్‌గా భావిస్తున్న కొత్త వేరియంట్ ఇప్పుడు దేశాన్ని చుట్టేస్తోంది. ఈ వేరియంట్ కేసులు కరోనా కొత్త వేరియంట్ ఒమైక్రాన్ ప్రమాదకరమైనదే అయినా పెద్దగా మరణాలు సంభవించలేదు. పెద్దగా ఇబ్బంది పెట్టకుండానే థర్డ్‌వేవ్ ముగిసింది.అయితే ఇప్పుడు కేసుల పెరుగుదల ఉ ధృతి సెకండ్ వేవ్ నాటి పరిస్థితులను స్ఫురింప చేస్తోంది. కేసులు వేగంగా పెరుగుతున్నాయి. మళ్లీ కరోనా సీజన్ మొదలైందా అన్న ఆందోళన కలిగిస్తోంది. అయితే ఇది ఎండమిక్ కు ముందు దశ అనీ, అతిగా భయపడటం అనవసరమనీ వైద్య నిపుణులు చెబుతున్నారు. మాస్కులు ధరించి, భౌతిక దూరం పాటించడం ద్వారా ఎలాంటి ముప్పు లేకుండా ఈ దశ నుంచి బయటపడొచ్చనీ అంటున్నారు.అయితే కరోనా ప్రస్తత వ్యాప్తి తీవ్రతపై ఇంకా ఇంకా శాస్త్రీయమైన స్పష్టత రాలేదు.. ప్రస్తుతం సోకుతున్న కరోనా లక్షణాలను అనలైజ్ చేసి నిర్ధారించాల్సిన అవసరం ఉంది. శాస్త్రవేత్తలు ఆ పనిలోనే ఉన్నారు.దీంతో కొత్త వేరియంట్ విషయంలో త్వరలోనే ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అయితే ప్రాథమిక అంచనా మేరకు దీని వ్యాప్తి తీవ్రత వేగంగా ఉంటుందనీ, గతంలో వ్యాక్సినేషన్ చేయించుకున్న వారికి కూడా ఈ కొత్త వేరియంట్ నుంచి లక్షణ లేదనీ వార్తలు వస్తున్నాయి. అయితే వాటిని శాస్త్రీయ ఆధారాలేవీ లేవు. ప్రజలలో ఆందోళనను పెంచేందుకు తప్ప ఇటువంటి వార్తల వల్ల మరే ప్రయోజనం ఉండదు. ప్రజలలో పేనిక్ కలిగించే ఇటువంటి వార్తలను, వదంతులను నమ్మకూడదు. ఇక జనంలో కూడా కరోనా మూడో వేవ్ తరువాత ఆ మహమ్మారి అంతరించిపోయిందన్న భావనకు వచ్చేశారు. ఇప్పుడు ఎవరూ మాస్కులు ధరించడానికి పెద్దగా సుముఖత చూపడం లేదు. రెండేళ్లు పండుగలూ, పబ్బాలకూ దూరంగా ఉన్న ప్రజలు ఇక అందుకు ఇష్టపడటం లేదు. కనుకనే పండుగలు.. శుభకార్యాలలో గుంపులు గుంపులుగా గుమికూడుతున్నారు. ఇది ఎంత మాత్రం సరికాదు.మొదటి సారి అత్యంత పకడ్బందీగా మహమ్మారిని కట్టడి చేసిన ప్రభుత్వాలు, సెకండ్ వేవ్‌లో మాత్రం పూర్తిగా విఫలమయ్యాయి. థర్డ్‌వేవ్‌లో ప్రజలు కూడా జాగ్రత్తలు పాటించారు. అయితే ఆ తరువాత.. మహమ్మారి పునరాగమనాన్ని ఎదుర్కొనే విషయంలో మాత్రం ప్రజలలోనూ, ప్రభుత్వాలలోనూ కూడా సంసిద్ధత కొరవడింది. రోనా కొత్త ఇన్ఫెక్షన్లు విస్తరిస్తున్న వేళ అలసత్వ వద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరోసారి రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్ చేసింది. కరోనా మహమ్మారి పూర్తిగా తొలిగిపోలేదని పేర్కొంది. అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ రాష్ట్రాలకు లేఖ రాసారు. కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతున్న ఆస్పత్రుల్లో చేరికలు, మరణాల సంఖ్య తక్కువగా ఉంటున్నా..పాజిటివ్ కేసుల సంఖ్య ఎక్కువగా ఉందనే విషయం గుర్తించాలని సూచించింది. వ్యాప్తి ఎక్కువగా ఉందని అప్రమత్తం చేసింది. నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్రం రాష్ట్రాలకు రాసిన లేఖలో స్పష్టం చేసింది. అతి భయం అవసరం లేదు కానీ జాగ్రత్తలు పాటించే విషయంలో ఎటువంటి నిర్లక్ష్యానికీ తావియరాదు.

# సత్తెనపల్లి టీడీపీలో త్రిముఖ పోటీ

గుంటూరు, ఏప్రిల్ 25, ఏ మాత్రం కొంచెం కష్టపడినా ఆ నియోజకవర్గం నుంచి విజయం సాధించడం సులభం. ఇప్పటికే స్థానిక ఎంఎల్ఏపై పలు ఆరోపణలు రావడం ప్రతిపక్షానికి ప్లస్... కానీ అక్కడ ఉన్న ప్రతిపక్ష పార్టీ నాయకులలో సీటు కోసం జరుగుతున్న గొడవలు అధిష్టానానికి చికాకు తెప్పిస్తున్నాయి. ఈ గ్రూప్ తగాదాలు ఆ పార్టీ అభిమనులలో సైతం నిస్తేజాన్ని నింపుతున్నాయి. నాయకులు ఏకతాటిగా నడవకపోతే.. విజయం సాధించే సీటును కోల్పోవడం తథ్యం మంటున్నారు నియోజకవర్గం ప్రజలు. పిట్టపోరు పిల్లి తీర్చిన చందంగా వీరికి జలక్ ఇచ్చి కొత్తగా పార్టీలో చేరిన సీనియర్ నేత కన్నా లక్ష్మీనారాయణ తెరమీదకు వచ్చారు.కోడెల మరణం తరువాత... సత్తెనపల్లి నియోజకవర్గం పెద్దగా పరిచయం చేయనవసరం లేదు. 2014లో కోడెల శివప్రసాద్ ఈ నియోజకవర్గం విజయం సాధించి విభజిత ఆంధ్రప్రదేశ్ కు మొదటి స్పీకర్ గా విధులు నిర్వహించారు. 2019 లో కోడెలను ఓడించి అంబటి రాంబాబు ఇక్కడ నుంచి విజయకేతనం ఎగురవేశారు. ప్రస్తుతం మంత్రిగా కొనసాగుతున్నారు. టీడీపీ పార్టీ ?డిపోవడం ఆతర్వాత కోడెల మృతి తర్వాత సత్తెనపల్లి నియోజకవర్గానికి ఇంచార్జ్ నియామకం జరగలేదు...నియోజకవర్గం ఇంచార్జ పదవికోసం ముగ్గురు ఆశావాహులు తీవ్ర స్థాయిలో ప్రయత్నం చేసుకుంటున్నారు. తప్పు లేదు కానీ పార్టీ క్యాడర్ ను మూడు వర్గాలుగా చేసుకొని ఒకరిపై ఒకరు విమర్శలు, ప్రతి విమర్శలు చివరకు దాడులు కూడా చేసుకుంటూ పార్టీ పరువును బజారుకు ఈడ్చారంటున్నారు పార్టీ అభిమానులు. కోడెల వారసుడుగా తనకే ఇంచార్జ్ పదవి కావలని కోడెల కుమారుడు శివరాం ఆశిస్తున్నారు. గతంలో ఎంఎల్ఏ గా పనిచేసిన అనుభవం ఉన్న వైవీ ఆంజనేయులు తను రేసులో ఉన్నానంటుండగా... ఆరంభం నుంచి పార్టీ కోసం కష్ట పడుతున్న తనకు ఏంతక్కువ అని టీడీపీ యువ నాయకుడు మల్లీ అడుగుతున్నారు.కోడెల శివప్రసాదరావు మృతి చెందిన నాటి నుంచి సత్తెనపల్లి నియోజకవర్గం లో టీడీపీ పార్టీ మూడు ముక్కల ఆటను తలపిస్తుంది. క్రమ శిక్షణకు మరో రూపం టీడీపీ పార్టీ అని చెప్పుకుటారు. కానీ ఇక్కడ మాత్రం క్రమశిక్షణ మాత్రం మచ్చుకు కూడా కనిపించడం లేదు. ముగ్గురూ ఏవరకి వారు పోటా పోటీగా పార్టీ కార్యక్రమాలను చేస్తు పార్టీ క్యాడర్ నే ఇబ్బంది పెడుతున్నారు. ఎన్నో సార్లు అదిష్టానం గ్రూపు రాజకీయాలకు చెక్ పెట్టాలని చూసింది.. ఈ ముగ్గుర్ని పిలిపించి మాట్లాడింది, అప్పటికి అధిష్టానం మాట శిరోధార్యం ఆనటం... రెండు సంవత్సరాల నుంచి సత్తెనపల్లి టీడీపీలో ఇదే తంతు నడుస్తోంది..గతంలో వైవీ. ఆంజనేయులు టీడీపీ ఎంఎల్ఏగా సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. ఆతర్వాత పార్డీ నుంచి అవకాశం దక్కలేదు. 2014లో కొడెల సత్తెనపల్లి నుంచి పోటీ చేసి విజయం సాధించడం, 2019లో ?డిపోవడం జరిగింది. కోడెల మరణం తర్వాత లైమ్ లైట్ లోకి నచ్చాడు వైవీ. అదిష్టానం సత్తనపల్లి సీటు తనకే ఇస్తుందంటూ ప్రచారం చేసుకున్నారు. కోడెల మరణం తర్వాత ఆయన కుమారుడు యాక్టివ్ అయ్యారు. సీటు తనకే కావాలంటూ పార్డీ కార్యక్రమాలను చేయడం ప్రారంభించారు. సత్తెనపల్లి లో టీడీపీ కార్యాలయం ఉన్న కోడెల శివప్రసాద్ తన ఇంటి వద్దే పార్టీ కార్యక్రమాలు నిర్వహించేవారు. అదే సాంప్రదాయాన్ని కోడెల కుమారుడు కోడెవ శివరాం కొసాగించారు.పార్టీకి సంబంధించిన కార్యక్రమాలను కోడెల శివరాం తన ఇంటి వద్ద నుంచి నిర్వహించగా... వైవీ ఆంజనేయలు సత్తెనపల్లి లోని టీడీపీ పార్టీ కార్యాలయం లో పార్డీ కార్యక్రమాలు పోటా పోటీగా నిర్వహించడం ప్రారంభించారు. పార్టీ కార్యకర్తలు రెండు వర్గాలుగా చీలారు. కొంత మంది పార్టీ నాయకులు అయితే పార్టీ కార్యక్రమాలలో పాల్గొనడమే మాను కొన్నారు.సత్తెనపల్లి లో అన్నా క్యాంటీన్ లను కూడా ఎవరికి వారు ఏర్పాటు చేశారు. బస్టాండ్ సెంటర్ లో కోడెల శివరాం, పార్టీ కార్యాలయం సమీపంలో వైవీ ఆంజనేయులు ప్రారంభించారు. అయితే అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవ సమయంలో గొడవ పడటం.... అన్నా క్యాంటీన్ ఏర్పాటును తెలియచేస్తూ ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను సహితం ఒకరివి మరొకరు చించి వేయడంతో పార్టీ అదిష్టానం సీరియస్ అయింది. పార్టీ కార్యక్రమాలు వర్గాలుగా విడిపోయి చేయడంతో పార్టీ క్యాడర్ లో క్రమశిక్షణ లోపించింది. ఈ సంఘటన నడుమ పార్టీకి సంబంధించిన కార్యక్రమాలను తప్పనిసరిగా పార్టీ కార్యాలయంలో నిర్వహించాలని ఆదేశించారు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు. పార్టీ ఆదేశాలను పాటిస్తూ కోడెల శివరాం పార్టీ ఆఫీస్ లో కార్యక్రమం నిర్వహించేందుకు వెళ్ళగా వైవీ వర్గం అడ్డుకుంది. ఈ సందర్భంగా రెండు గ్రూపులు కుర్చీలతో దాడి చేసుకొని పార్టీ పరువును బజారుకు ఈడ్చారని పార్టీ అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు.నాగార్జున సాగర్ కుడి కాలువకు నీరు విడుదల చేయక పోవడంతో ఆయకట్టు లక్ష ఎకరాలలో పంట ఎండిపోతుంది అంటు రైతులు ఆందోళన చెందారు. కుడి కాలవకు నీరు విడుదల చేయాలంటూ సత్తెనపల్లి టీడీపీ నాయకులు వైవీ ఆంజనేయులు, శివరాం, అబ్బూరి మల్లీ.. ఎవరికి వారు తమ గ్రూపులతో వెళ్ళి ఆందోళన చేశారు. వీళ్ళలో వీళ్ళకే ఐఖ్యత లేదు ఇక పార్టీని ఏమి కాపాడతారంటూ ప్రజలలో చర్చ మొదలైంది. ఆ తర్వాత టీడీపీ జాతీయ అద్యక్షుడు చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఫ్లెక్సీల ఏర్పాటు సందర్భాలలో కూడా గ్రూపు రాజకీయాలు భగ్గుమన్నాయి. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను సైతం ఒకరి వర్గానివి మరొకరు చించివేశారు. స్థానిక ఎంఎల్ఏ మంత్రి అంబటి రాంబాబుపై ఈ ప్రాంతంలో కొంత వ్యతిరేకత ఇప్పటికే ఎస్టాబ్లిష్ అయింది. టీడీపీ పార్టీ పట్ల ప్రజలలో కొంత సానుకూలత ఉంది. ఇలాంటి పరిస్థితిలో కొద్దిగా కృషి చేసినా టీడీపీ విజయం సాధించడం సులభమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వర్గపోరుతో చేతులారా గెలిచే సీటును వదిలేస్తున్నారని టీడీపీ అభిమానులు ఆవేదన చెందుతున్నారు.అయితే పార్టీలో రీసెంట్ గా జాయిన్ ఆయిన మాజీ మంత్రి కన్నా లక్ష్మీ నారాయణను సత్తెనపల్లి నుంచి పోటీ చేయిస్తే పరిస్థితి ఏవిధంగా ఉంటుందని అధిష్టానం ఆలోచన చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. సత్తెనపల్లి పంచాయతీ ఎంత తొందరగా చేస్తే అంత మంచిదట. కాలక్షేపం చేస్తే అసలుకే మేసం రావడం ఖాయమంటున్నారు టీడీపీ అభిమానులు. ఈనెల 26 వ తేదిన సత్తెనపల్లిలో జరిగే ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి ప్రోగ్రామ్ లో చంద్రబాబు పాల్గోనున్నారు. అక్కడ జరిగే బహిరంగ సభలో నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ ని ప్రకటిస్తే ప్రాబ్లెమ్ సాల్వ్ అవుతోందా... ఏం జరుగుతుందో తెలియాలంటే ఒకట్రెండు వేచి చూడక తప్పదు.

# రఘువీరా రీ ఎంట్రీ ఇచ్చినట్టేనా



అనంతపురం, ఏప్రిల్ 25, మూడు దశాబ్దాల పాటు ఉమ్మడి ఏపీ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన నీలకంఠాపురం రఘువీరారెడ్డి నాలుగేళు ళ్లగా సైలెంట్ అయ్యారు. రాష్ట్ర విభజన తర్వాత జరిగిన రెండు ఎన్నికల్లోనూ ఆయన్ను ఓటమి పలుకరించింది. అప్పటి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాల్లో కీలకంగా వ్యవహరించిన రఘువీరా రాజకీయ జీవితంపై రాష్ట్ర విభజన ప్రభావం బాగా పనిచేసింది. ఏపీలో కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోవడంతో ఆ పార్టీ నాయకులను పట్టించుకునేవారే లేకుండా పోయారు. దీంతో రఘువీరా కూడా సైలెంట్‌గా రాజకీయాల నుంచి పక్కకు జరిగి సొంత గ్రామం అనంతపురం జిల్లా మడకశిర నియోజకవర్గంలోని నీలకంఠాపురంలో వ్యవసాయం చేసుకుంటూ ప్రశాంత జీవితం గడుపుతున్నారు. ఏపీసీసీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకున్నాక పూర్తిగా రాజకీయాలకు దూరంగా ఉంటున్నప్పటికీ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర కర్నాటకలో సాగుతున్నపుడు ఆయన వెళ్లి పాదయాత్రలో పాల్గొన్నారు. ఇప్పుడు కర్నాటక అసెంబ్లీ ఎన్నికలు రావడంతో హఠాత్తుగా ఆయనకు రాజకీయాల మీద గాలి మళ్లింది. కాంగ్రెస్ హైకమాండ్ రఘువీరాను బెంగళూరు సిటీ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా నియమించడంతో ఆయనలో ఉత్సాహం ఉప్పొంగుతోంది. ఈ నేపథ్యంలోనే తన స్వగ్రామం నీలకంఠాపురంలో కాంగ్రెస్ కార్యకర్తలతో రఘువీరా సమావేశం నిర్వహించారు. తాను మళ్లీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నట్లు కార్యకర్తలను ఉద్దేశించి ప్రకటించారు.

కర్నాటక ఎన్నికల్లో తాను చురుగ్గా పాల్గొనబోతున్నట్లు చెప్పిన రఘువీరా.. ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని ప్రకటించారు. ఏపీ రాజకీయాలపై మాత్రం ఆయన నోరు మెదపలేదు. గతంలో మాదిరిగా రాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషిస్తారా? లేదా అన్న విషయంలో మాత్రం ఎలాంటి స్పష్టత లేదు. ఇప్పటికైతే కర్నాటక ఎన్నికల ప్రచారం మీదే ఆయన దృష్టి సారించారు. అక్కడ ఫలితాలు బాగుంటే తిరిగి ఏపీ రాజకీయాల్లో కూడా యాక్టివ్ అవుతారేమో చూడాలి. నాలుగేళ్ళుగా రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉన్న రఘువీరా ఇప్పుడు హఠాత్తుగా కర్నాటక ఎన్నికల రంగంలోకి దిగడం అనంతపురం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఇంతకాలం ఎందుకు మౌనంగా ఉన్నారు? ఇప్పుడు ఎందుకు మళ్లీ రాజకీయాల్లోకి వస్తున్నారంటూ చర్చించుకుంటున్నారు.

# తీరనున్న గ్యాస్ బండ కష్టాలు



తిరుపతి, ఏప్రిల్ 25,ప్రజలకు గ్యాస్ కష్టాలు తీరనున్నాయి. సిలిండర్ బుక్ చేయడం..అది వచ్చేందుకు సమయం పట్టడం..ఈలోపు అవస్థలకు చెక్‌పడనుంది. గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా దేశవ్యాప్తంగా చేపట్టే పైప్డ్ నేచురల్ గ్యాస్ పనుల్లో భాగంగా రూ.వంద కోట్ల బడ్జెట్‌తో తిరుపతి? తిరుత్తణి మార్గంలో 75 కిలోమీటర్ల మేర గ్యాస్ పైప్‌లైన్ అమర్చుతున్నారు. ఏజీ అండ్ ప్రతమ్ కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో లేబర్ కాంట్రాక్టర్ల ద్వారా గ్యాస్ పైప్ లైన్ల పూడిక పనులు ప్రస్తుతం వేగంగా జరుగుతోంది. తిరుపతిలో ప్రారంభమైన పైపుల పూడిక పనులు ప్రస్తుతం నగరిలో కొనసాగుతున్నాయి. సమీపంలోని తిరుత్తణికి చేరుకుంటే పూడిక పనులు పూర్తయినట్లే.మెయిన్ సోర్స్ స్టేషన్ నుంచి గ్యాస్ సిటీ స్టేషన్‌కు చేరుకుంటుంది. అక్కడి నుంచి జిల్లా రెగ్యులేటింగ్ స్టేషన్‌కు.. అక్కడి నుంచి ఇన్‌సైడ్ సొసైటీకి.. అక్కడి నుంచి నివాసాలకు సరఫరా అవుతుంది. నివాసాలకు వచ్చే గ్యాస్‌పైప్‌లైన్ తొలుత మీటర్ రెగ్యులేటర్‌కు అనుసంధానమై తదుపరి వంటగదిలోని సౌ పైపునకు కలుపుతారు. వాడకాన్ని అనుసరించి బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది.పైప్‌లైన్ పనులు అ?యతంత భద్రత ప్రమాణాలతో జరుగుతున్నాయి. ఈ పైపులను 1.7 మీటర్లు (సుమారు 6 అడుగుల) లోతులో అమర్చు తున్నారు. లీకేజీకి ఆస్కారం లేకుండా 16 ఇంచుల వ్యాసార్థం కలిగిన పటిష్టమైన 4 లేయర్‌ల వెల్డింగ్, 3 లేయర్ సేఫ్టీ ఉన్న పైప్ లైన్లను ఈ ప్రక్రియకు వాడుతున్నారు. పైప్ లైన్ మార్గంలో సూచికలను ఏర్పాటు చేస్తారు. ఇవి ఉన్న ప్రాంతంలో బోర్లు వేయడం, బావు లు తవ్వడం, చెట్లు నాటడం నిషేధం. పైపులై న్లు జాతీయ రహదారి పక్కనే వెళుతున్నాయి.పైప్‌లైన్ ఏర్పాటు పూర్తి అయిన తరువాత తిరుపతి, తిరుత్తణి మార్గంలో రెండు ఫిల్లింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తారు. గ్యాస్ పైపుల్లో పంపే ముందు రెండు సార్లు నీటిని పంపి అల్ట్రా సోనిక్ టెస్ట్ చేస్తారు. పూర్తి స్థాయిలో పైప్ లీకేజీ లేదని నిర్ధారణ అయిన పిదపే గ్యాస్‌ను సరఫరా చేస్తారు. గ్యాస్‌తో నడిచే వాహనాలకు ఫిల్లింగ్ స్టేషన్ల వద్ద సరఫరా చేస్తారు.అగ్ని ప్రమాదాలకు ఎలాంటి ఆస్కారం లేకుండా పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుంది. పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేసి, పరీక్షల అనంతరం ఫిల్లింగ్ స్టేషన్‌కు గ్యాస్ వచ్చేందుకు ఏడాది సమయం పడుతుంది. ఆపై ఇళ్లకు పైప్‌లైన్ ఏర్పాటు చేస్తాం. ప్రస్తు తం లక్నోలో పైప్‌లైన్ గ్యాస్ సరఫరా ప్రక్రియ పూర్తిస్థాయిలో పూర్తయి ఇంటింటికీ సరఫరా చేస్తున్నాం.

# తెరపైకి రాయల తెలంగాణ డిమాండ్



అనంతపురం, ఏప్రిల్ 25,టీడీపీ సీనియర్ నేత జేసీ దివాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాయలసీమను తెలంగాణలో కలపాలని జేసీ డిమాండ్ చేశారు. రాయలసీమను తెలంగాణలో కలుపుకోవాల్సిన అవసరం సీఎం కేసీఆర్ కు ఉందన్నారు. రాయల తెలంగాణ అవ్వడానికి ఎవరికి అభ్యంతరం లేదన్నారు. ఈ విషయంపై నాయకులతో చర్చిస్తున్నామన్నారు. ఎన్నికల తర్వాత ఈ విషయంపై నేతలందరినీ కలుస్తానన్నారు. రాయలసీమను తెలంగాణలో కలిపినప్పుడే రాయలసీమ సాగునీటి సమస్య తీరుతుందన్నారు. రాష్ట్రాలను విడగొట్టడం కష్టమన్న జేసీ... కలపడం సులభమని వ్యాఖ్యానించారు. తమ వాళ్లు ప్రత్యేక రాయలసీమ అంటున్నారని, అది సాకారం అయితే మంచిదేననే జేసీ దివాకర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. "రాయలసీమను తెలంగాణలో కలపాలి. అప్పుడే రాయలసీమ సాగునీటి సమస్య తీరుతుంది. రాష్ట్రాన్ని విడగొట్టడం కష్టంగాని కలపడం సులభం. రాయలసీమను తెలంగాణలో కలిపితే ఎవరికి ఎటువంటి అభ్యంతరం లేదు."– జేసీ దివాకర్ రెడ్డి రాష్ట్ర విభజన టైంలో రాయలసీమను తెలంగాణలో విలీనం చేయాలని డిమాండ్లు వినిపించాయి. రాష్ట్ర విభజన జరిగి కూడా దాదాపు తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా రాయలసీమను తెలంగాణలో కలపాలని మళ్లీ డిమాండ్ తెరపైకి తేవడంపై రాజకీయ విశ్లేషకులు చర్చిస్తున్నారు. ఏపీ విభజన సమయంలో కొంత మంది సీమ నేతలు రాయల తెలంగాణ ప్రతిపాదనలు తెచ్చారు. అయితే రాయల తెలంగాణ సాధ్యం కాలేదు. మళ్లీ ఇన్నేళ్లు తర్వాత జేసీ దివాకర్‌రెడ్డి రాయల తెలంగాణ అంశం తెరపైకి తేవడం సంచలనంగా మారిపోయింది. ఇటీవల తెలంగాణ అసెంబ్లీలో ప్రత్యక్షమైన జేసీ దివాకర్‌రెడ్డి.. తెలంగాణ వదిలిపెట్టి తాము నష్టపోయమాన్నారు. తాను ఏపీ వదిలేసి తెలంగాణకు వచ్చేస్తానని చెప్పుకొచ్చారు. అప్పట్లో తెలంగాణ అసెంబ్లీలో సీఎం కేసీఆర్‌ను కలిసిన జేసీ.. కేసీఆర్ సీఎం అయ్యాక కలవలేదని, అందుకే కలుద్దామని వచ్చినట్లు చెప్పారు. ఏపీ కన్నా తెలంగాణలో పాలన బాగుందని మెచ్చుకున్నారు. రాజకీయ అంశాలు పక్కనబెడితే తాను రాయల తెలంగాణ కోరుకున్నానన్నారు. రాష్ట్రం విడిపోయాక రాయలసీమ నష్టపోయిందన్నారు. 2021లో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మాజీ మంత్రి, టీడీపీ నేత జేసీ దివాకర్‌రెడ్డి కలిశారు. అప్పట్లో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అక్కడకు వచ్చిన కేసీఆర్‌తో శాసనసభ ఆవరణలో జేసీ దివాకర్ రెడ్డి కలిసి పలు అంశాలపై మాట్లాడారు. అంతకు ముందు సీఎల్పీ కార్యాలయంలో భట్టి విక్రమార్క, జీవన్‌రెడ్డి, జగ్గారెడ్డి తదితరులతో జేసీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జేసీ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నాగార్జునసాగర్‌లో కాంగ్రెస్ నేత జానారెడ్డి గెలవడం కష్టమని ముందే చెప్పానన్నారు. ఆయన ఎందుకు ఓడిపోయారో అందరికీ తెలుసన్న ఆయన... తనకు జానారెడ్డి మంచి మిత్రుడని తెలిపారు. రాజకీయాలు బాగోలేవని, సమాజం కూడా బాగోలేదన్నారు. ఏపీ వదిలేసి తెలంగాణకు వస్తానన్నారు. తెలంగాణ వదిలిపెట్టి నష్టపోయామన్నారు. రాయల తెలంగాణ కావాలని నాడు జైపాల్‌రెడ్డిని అడిగితే ఒప్పుకోలేదని జేసీ వ్యాఖ్యానించారు. తాను రాజకీయంగా ఎదిగింది కాంగ్రెస్‌లోనే అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక కలవలేదని తెలిపారు. అందుకే ఇప్పుడు కలిశానని చెప్పుకొచ్చారు. రాష్ట్ర విభజనతో తమ ప్రాంతానికి అన్యాయం జరిగిందన్న ఆయన... రాయలసీమ కూడా తెలంగాణతో కలిసి ఉంటే బాగుండేదని కేసీఆర్‌తో చెప్పానని పేర్కొన్నారు.

# ఉగాది పురస్కారాలు ప్రధానోత్సవం

గుంటూరు,ఉగాది పురస్కారాలు ? 2023 ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా హోంమంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత పాల్గోన్నారు. గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో తెలుగు, సంస్కృత అకాడమీ ఆధ్వర్యంలో శోభకృత్ నామ ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. మంత్రి మాట్లాడుతూ వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన పురస్కార గ్రహీతలందరికీ పేరు పేరునా నా అభినందనలని అన్నారు. విద్యా, శాస్త్ర సాంకేతిక రంగంలో పి. గోపీకృష్ణ, వైద్య రంగంలో డాక్టర్ ఆళ్ళ గోపాలకృష్ణ గోఖలే, లలిత కళలలో పసుమర్తి పావని, జానపద, నాటక రంగంలో కురటి సత్యం నాయుడు, వ్యవసాయం రంగంలో వి. గోపిచంద్, సేవా రంగంలో మాదిరెడ్డి కొండారెడ్డి, ప్రత్యేక కేటగిరి కింద చిత్రకళలో ఆర్. సుభాష్ బాబు పురస్కారాలందుకున్నారు

## విశాఖ జైల్లో ఖైదీలకు జ్ఞాన సాగరం

విశాఖపట్నం, ఏప్రిల్ 25, మీకు స్టూడెంట్ నెంబర్ వన్ సినిమా గుర్తు ఉంది కదా. అందులో జూనియర్ ఎన్టీఆర్ ఒక పక్క జైలు శిక్ష అనుభవిస్తూనే మరోప్రక్క లా చదువుతాడు. ఇప్పుడు విశాఖ సెంట్రల్ జైలులో అలా శిక్ష అనుభవిస్తూనే చదువుకుంటున్న వారిసంఖ్య పెరుగుతోంది. ఇందులో కో ఇన్సిడెంట్ ఏంటంటే స్టూడెంట్ నెంబర్ వన్ సినిమాలో జూనియర్ చదివేది కూడా విశాఖ జైలులోనే కావడం. ఆవేశంలో నేరాలకు పాల్పడి జైలు పాలయ్యేవారు ఎంతోమంది ఉన్నారు. అలాంటివారిలో తమ జీవితం ఇక జైలుపాలే అనుకోకుండా చదువుకుని రిలీజ్ అయ్యాక మెరుగైన జీవితం గడపాలనుకునే వారు చదువుపై దృష్టిపెడుతున్నారు. జైలు అధికారులు కూడా వారికి చదువుకునే అవకాశం కల్పించడంతో పాటు దానికి తగ్గ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. దానితో ఒక పక్క జైలులో రకరకాల పనులు చేసుకుంటూనే మరోపక్క చదువుకుంటు ఉన్నవారున్నారని జైలు అధికారులు చెబుతున్నారు. వారిలో 10థ్ క్లాస్ నుంచి డిగ్రీ ,పీజీల వరకు చదువుతున్న వారున్నారు. ఈ అకాడమిక్ ఇయర్ పరీక్షలు రాసినవారు 23 మంది ఉన్నారు. వీరు కాకుండా కంప్యూటర్ కోర్సులు నేర్చుకున్నవారు మరో 50 మంది వరకూ ఉన్నారు. గతంలో అంటే 2019–20లో 29 మంది, 2020–21లో 32 మంది , 2021–22 లో 17 మంది విశాఖ జైలు నుంచి తమ తమ చదువులు పూర్తి చేశారు. 2010లో అయితే లైఫ్ ఇంప్రిజెన్మెంట్ శిక్ష అనుభవిస్తున్న ఒక ఖైదీ పీజీలో గోల్డ్ మెడల్ సాధించి సంచలనం సృష్టించాడు . ఈ జైలులో శిక్షలు పడినవారు, రిమాండ్ లో ఉన్నవారు కూడా చదువు పాడు కాకుండా కొనసాగించే అవకాశం ఉంది. అసలు చదువుకోని వారు కూడా జైల్లో ఉంటారు. అలాంటి వారికోసం అడల్ట్ ఎడ్యుకేషన్ కింద చదువు చెబుతున్నారు. వారు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ ద్వారా 10థ్ క్లాస్ వరకూ చదువుకుంటున్నారు. డిగ్రీ ,పీజీలు చదివేవారికి క్లాసులు ఆంధ్రా యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. వారికోసం ప్రత్యేకంగా జైలు రిక్రూట్మెంట్ లో భాగంగా అపాయింట్ అయిన టీచర్ ఒకరు ఉంటారు. ఉదయం 8 నుంచి 11 వరకు , మధ్యాహ్నం 1:30 నుండి 4 గంటల వరకూ ఖైదీలకు క్లాసులు ఉంటాయి. ఎగ్జామ్స్ టైంలో ఏయూ నుంచి వచ్చిన ప్రతినిధులే ఇన్విజిలేషన్ చేస్తారు. అలాగే కొన్ని కార్పొరేట్ సంస్థల ఆధ్వర్యంలో టెక్నికల్, కంప్యూటర్ ట్రైనింగ్ లు అందిస్తారు. ఇక ఈ జైలులో ఖైదీల కోసం "జ్ఞాన సాగరం " పేరుతో ప్రత్యేక లైబ్రరీని కూడా ఏర్పాటు చేశారు. ఏదేమైనా విశాఖ జైలులోని ఖైదీలకు చదువు పట్ల ఆసక్తి కలిగించడం లో అధికారులు తీసుకుంటున్న చర్యలు సక్సెస్ కావడంతో అందరి నుంచి ప్రశంసలు అందుతున్నాయి.

## బద్వేల్ లో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి గొడుగులకు భక్తుల నీరాజనాలు

బద్వేలు నెల్లూరు జిల్లా రాపూరు మండలం పెంచలకోనలో వెలిసి ఉన్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి గొడుగులకు బద్వేల్ లో భక్తులు నీరాజనాలు పలుకుతున్నారు స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం మే మాసంలో జరుగుతాయి ఈ ఏడాది వచ్చేనెల ఒకటో తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమై ఏడవ తేదీ వరకు జరుగుతాయి స్వామివారి బ్రహ్మోత్సవాల సమయంలో ఈ గొడుగులు భక్తులు తీసుకువస్తారు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి సమీపంలో ఉండే గ్రామాల భక్తులు ఎంతో పవిత్రంగా స్వామివారి గొడుగులు తయారు చేసుకొని అంతే పవిత్రంగా బృందాలుగా ఏర్పడి పట్టణాలకు గ్రామాలకు వెళతారు ఈ ఆచారం చాలా దశాబ్దాలుగా సాగుతుంది స్వామివారి గొడుగులు వచ్చిన ప్రాంతంలో భక్తులు నీరాజనాలు పలకడంతోపాటు తమకు తోచిన విధంగా కానుకలు సమర్పిస్తారు బ్రహ్మోత్సవాలు ప్రారంభానికి రెండు మూడు రోజుల ముందు వరకుఇలా ఊరు రా తిరిగి భక్తులు ఇచ్చిన కానుకలు తీసుకొని తిరిగి కాలినడకన పెంచలకోనకు చేరుకుంటారు ప్రజలు ఇచ్చిన కానుకలు స్వామివారికి సమర్పిస్తారు ఏది ఏమైనా బద్వేల్ ప్రాంతంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి గొడుగులకు ఒక ప్రత్యేకత ఉంది బద్వేలు నియోజకవర్గంలో వేలాది కుటుంబాలు శ్రీ లక్ష్మి నరసింహ స్వామికి భక్తులు ఉండడం విశేషం

## రోడ్డుపైనే జెసి ప్రభాకర్ రెడ్డి నిద్ర, స్నానం

తాడిపత్రి మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో తాడిపత్రి మాజీ ఎమ్మెల్యేప్రస్తుతం మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి నిరసన కార్యక్రమం కోనసాగిస్తున్నారు. అంతే కాకుండారాత్రి రోడ్డు డివైడర్పై నిద్రించి, ఉదయం మున్సిపల్కార్యాలయం ఆవరణంలో స్నానం చేశారు. న్యాయం జరిగే వరకూ తగ్గేదేలా అని జెసి ప్రభాకర్ రెడ్డి నిరసన తెలియజేస్తున్నారు. తాడిపత్రిలో నిన్న ఉదయం నుంచి హైటెన్షన్ కొనసాగింది. పెన్నా నదిలో ఇసుక అక్రమ రవాణాతో పాటు, తాడిపత్రిలో మున్సిపల్ కమిషనర్ విధుల నిర్లక్ష్యంపై మున్సిపల్ ఆఫీస్ ఎదుట వంటావార్పునకు జేసీ పిలుపు నిచ్చారు. దీంతో జేసీ ఇంటిదగ్గరకు టీడీపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. నిరసన కార్యక్రమానికి అనుమతి లేదన్న పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా జేసీ ప్రభాకర్రెడ్డిని హౌస్ అరెస్ట్ చేశారు. 100 మంది టీడీపీ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. పోలీసుల చర్యలను ఖండిస్తూ తన ఇంటి ముందే కుర్చీలో కూర్చొని జేసీ నిరసన తెలిపారు. కుర్చీతో సహా జేసీని బలవంతంగా తిరిగి లోపలికి తీసుకెళ్లేందుకు పోలీసులు యత్నించారు. దీంతో తాడిపత్రిలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది.అయితే, తాడిపత్రి పట్టణంలో రాత్రి హైడ్రామా కొనసాగింది. కౌన్సిలర్లను అరెస్ట్ చేయడంపై జేసీ ప్రభాకర్ రెడ్డి ఆందోళన నిర్వహించారు. అర్ధరాత్రి వరకు రోడ్డుపైనున్న డివైడర్లపై పడుకుని నిరసన వ్యక్తంచేశారు. సాయంత్రం కౌన్సిలర్లను పోలీసులు అరెస్ట్ చేయడంతో జేసీ ఈ నిర్ణయం తీసుకున్నారు. అనంతరం పోలీసులు జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంట్లోకి తీసుకెళ్లారు. అయినప్పటికీ.. జేసీ నిరసనను కొనసాగిస్తున్నారు. ఉదయాన్ని జేసీ ప్రభాకర్ రెడ్డి తాడిపత్రి మున్సిపల్ ఆఫీసుకు వచ్చారు. ఆఫీసు ఆవరణలోనే బ్రష్ చేసి, స్నానం చేశారు. దీంతో మున్సిపల్ ఆఫీసుకు వస్తానన్న పంతాన్ని జేసీ నెగ్గించుకున్నారు. నిన్నటి నుంచి కొనసాగుతున్న హైడ్రామా రాత్రి డివైడర్లపై పడుకుని నిరసన తెలిపే వరకు వెళ్లింది.

## యువతి స్పాట్ డెత్

విశాఖపట్నం విశాఖపట్నం కంబాల కొండ జాతీయ రహదారిపై మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొట్టడంతో ఓ యువతి అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కేజీహెచ్ ఆస్పత్రికి తరలించారు. మృతురాలి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# రెట్టింపైన ఆవకాయ ధరలు



కాకినాడ, ఏప్రిల్ 25, కారం మిరపకాయలు రేటుచుక్కలు చూపిస్తున్నాయి. వీటికి నేనేం తక్కువ అన్నరీతిలో వున్నాయి నూనెల ధరలు. అన్ని ధరలు పెరిగి ఆవకాయ పెట్టుబడి రెండింతలు అవుతుంది. దీంతో ఈ ఏడాది ఆవకాయ ఘాటెక్కింది. పచ్చడి పెట్టాలంటే వేలరూపాయలు చేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. వందకాయలతో పచ్చడి పెట్టాలంటే ప్రస్తుత ధరల ప్రకారం చేతిలో పది వేల రూపాయలు ఉండాలి. ఇదే 50కాయలతో అయితే నాలుగు వేల రూపాయలు వరకైనా చేతిలో ఉండాల్సిందే. దీనికి కారణం పచ్చడికాయ దిగుబడి తగ్గిపోవడం, తయారీకి అవసరమైన సరుకుల ధరలు కొండెక్కడమే.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పచ్చడికాయ ఎక్కువగా రాజానగరం, గోకవరం, ఏజెన్సీ మండలాలతోపాటు తుని తదితర ప్రాంతాల్లోనే పండుతోంది. మెట్టప్రాంతాల నుంచి కూడా కాయ వచ్చేది. వాతావరణం అనుకూలించకపోవడంతో ఈ ఏడాది చాలాచోట్ల పూత దశలోనే రాలిపోయింది. అక్కడక్కడ అరకొరగా కాయలు కనిపిస్తున్నాయి. మరో పది రోజులు తర్వాత మార్కెట్లోకి కాయ రానుంది. సాధారణంగా పచ్చడికాయ ధర కాయ సైజును బట్టీ ఉంటుంది. తూర్పుగోదావరి జిల్లాలో ఎక్కువగా దేశవాళీ హైజర్లు, చిన్న, పెద్ద రసాలు ఆవకాయకు వాడుతుంటారు. ఎక్కువకాలం ముక్క మెత్తబడకుండా ఉండేందుకు కాయ కొనుగోలు చేసేటప్పుడు రాజీ పడరు.గతంలో ఈ రకం కాయలు సైజ్ ని బట్టి 10 నుంచి 15 రూపాయలు ఉండేది. ప్రస్తుతం దిగుబడి లేకపోవడంతో కాయ 20 నుంచి 30 రూపాయల మధ్య ఉండవచ్చన్న వాదనలు మార్కెట్లో వినిపిస్తున్నాయి. ఈ లెక్కన వందకాయలు కొనాలంటే 3వేల రూపాయలు ఉండాల్సిందే. ఇక పచ్చడి కారం ప్రధానం. గతంలో ఎన్నడూ లేనివిధంగా మిరపకాయలు ధరలు ఘాటెక్కాయి. కేజీ మేలు రకం 650 రూపాయలు పలుకుతుంది.ఇక మిల్లులో ఆడించాలంటే కేజీకి 70 రూపాయలు అవుతుంది. ఇవన్నీ కాకుండా బ్రాండెడ్ కారం కేజీ ప్రస్తుత ధర 750 రూపాయలు ఉంది. వందకాయల పచ్చడి. పెట్టాలంటే మూడున్నరనుంచి నాలుగుకేజీల కారం అవసరం. అంటే కారానికి 3వేల రూపాయలు ఖర్చవుతుంది. నూనె ధరలు సలసలా మరుగుతున్నాయి. సాధారణంగా పచ్చడిలో నువ్వులనూనె వాడతారు. ప్రస్తుతం మార్కెట్లో కేజీ 400 రూపాయలు ఉంది. వందకాయల పచ్చడి పెట్టాలంటే ఐదుకేజీల నూనె పడుతుంది. అంటే నూనెకు 2వేల రూపాయలు వెచ్చించాల్సిందే.ఇక ఆవపిండి కూడా మూడుకేజీల వరకు అవసరం. కేజీ 200 రూపాయలు ఉంది. ఈ లెక్కన మూడు కేజీలకు 600 రూపాయలు ఖర్చు, ఉప్పుకు వంద రూపాయలు అవుతుంది. ఇక మెంతులకు కూడా ఇదే ఖర్చు. ఈ లెక్కన ఈ ఏడాదిలో పచ్చడి పెట్టాలంటే 8వేలు నుండి పది వేల రూపాయలు వరకు చేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెరిగిన ధరలను చూసి ఇప్పట్నుంచే సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఆవకాయ పచ్చడి పెట్టగలమా.. అనేక ఆందోళనలో పడ్డారు. అసలు ఆవకాయ పచ్చడి లేకుండా రేపటినుంచి భోజనం ఎలా చేయాలో అర్థంకావడం లేదంటున్నారు జనం.

# రోడెక్కని రోడ్ మ్యాప్...

విజయవాడ, ఏప్రిల్ 25, బీజేపీ జనసేన మధ్య మళ్లీ రోడ్ మ్యాప్ రచ్చ మొదలైందా? ఏపీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ సునీల్ దేవధర్ తాజాగా ఎందుకంత అసహనంగా మాట్లాడారు? వైసీపీ విషయంలో ఏపీ బీజేపీ పెద్దలు ఢిల్లీలో ఏం చెప్పి వచ్చారు? వివాక హత్యకేసు తర్వాతి పరిణామాలను బీజేపీ పెద్దలు ఎలా చూస్తున్నారు? లెట్స్ వాచ్ఏపీలో రోడ్ మ్యాప్ రాజకీయాలు మరోసారి చర్చకు వచ్చాయి. బీజేపీ నుంచి మ్యాప్ రాకపోవడం వల్లే తానేం చేయలేకపోతున్నానని.. గతంలో చెప్పారు పవన్ కళ్యాణ్. అప్పట్లో దాని మీద పెద్ద చర్చే జరిగింది. అసలు పవన్ కోరుకుంటున్న రోడ్ మ్యాపేంటీ..? బీజేపీ ఏం ఇస్తానంది.. లాంటి చర్చోపచర్చలు జరిగాయి అప్పట్లో. అయితే ఆ తర్వాత అంతా లైట్ తీసుకున్నారు. తాజాగా బీజేపీ ఏపీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ సునీల్ దేవధర్ చేసిన కామెంట్స్‌తో రోడ్ మ్యాప్ మళ్ళీ టాక్ ఆఫ్ ది ఏపీ అయింది. పవన్‌కు తాము ఇవ్వాల్సింది ఎప్పుడో ఇచ్చేశామని.. కొత్తగా ఇప్పుడు ఏం లేదన్న దేవధర్ కామెంట్స్‌పై తిరిగి ఆసక్తికరమైన చర్చ మొదలైందట. ఢిల్లీ టూర్ వెళ్లొచ్చాక పవన్‌కు బీజేపీ అధినాయకత్వం చెప్పాల్సిన విషయాలన్ని చెప్పేసిందని, ఇక కొత్తగా ఏమీ లేదన్న చర్చ బీజేపీ వర్గాల్లో జరుగుతోందట. తెలంగాణ ఎన్నికలు, ఏపీలో అనుసరించాల్సిన వ్యూహాల పైనా.. జనసేన అధినేతకు బీజేపీ హైకమాండ్ దిశా నిర్దేశం చేసిందన్నది ఇంటర్నల్ టాక్ అట. దీనికి సంబంధించి ఇప్పటికిప్పుడే క్లారిటీ రాకున్నా.. కర్ణాటక ఎన్నికల తర్వాత మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నది ఏపీలో జరుగుతున్న చర్చ. అయితే పవన్ ప్రతిపాదించిన వైసీపీ వ్యతిరేక ఓటును చీలనివ్వబోమనే కోణంలో రోడ్ మ్యాప్ ఉంటుందా..? లేక మరేదైనా ప్రత్యామ్నాయం ఉందా అన్న విషయంలో మాత్రం ఎక్కడా స్పష్టత లేదు.మరోవైపు వైఎస్ వివేకా హత్య కేసు కేంద్రంగా జరుగుతున్న పరిణామాలు, మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి బీజేపీలో చేరిక, రెడ్డి సామాజిక వర్గంపై ఫోకస్ పెట్టాలని కిరణ్‌కు బాధ్యతల అప్పగింత వంటి అంశాలన్నీ బీజేపీ రోడ్ మ్యాపులో భాగమేనా..? అన్న ప్రచారం కూడా ఏపీ పొలిటికల్ సర్కిల్స్‌లో జరుగుతోంది. అలాగే గతంలో మాదిరిగా ఇకపై ఏపీకి అప్పుల విషయంలో కేంద్ర ప్రభుత్వంఉదాసీనంగా ఉండే అవకాశాలు తక్కువేనన్న చర్చ మొదలైంది. ఏ రాష్ట్రానికి లేని విధంగా రుణాల విషయంలో ఏపీకి వెసులుబాట్లు ఇస్తుండటం వల్ల బీజేపీ–వైసీపీ ఒకటేనన్న భావన పెరుగుతోందని రాష్ట్ర బీజేపీ నేతలు ఢిల్లీ పెద్దలకు గట్టిగానే చెప్పారట. అందుకే గతంలో పోల్చుకుంటే? ఇక మీదట ఏపీ ప్రభుత్వానికి బీజేపీ వైపు నుంచి అంత సహకారం ఉండకపోవచ్చన్న విశ్లేషణలు బయలుదేరాయి.ఇవన్నీ బీజేపీ–జనసేన రోడ్ మ్యాపులో భాగమేననే చర్చ ఏపీ బీజేపీ వర్గాల్లో జోరుగా జరుగుతోందట.ఇదే సందర్భంలో మరో చర్చా మొదలైంది. సునీల్ దేవధర్ రోడ్ మ్యాప్ గురించి మాట్లాడిన సందర్భంలో అంత అసహనానికి గురి కావాల్సిన అవసరమేముందన్నది కొందరి అభిప్రాయం అట. రోడ్ మ్యాప్ అంటే చాలు? బీజేపీ నేతలకు పుండు మీద కారం చల్లినట్టు ఉంటుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోందట. నిజంగానే బీజేపీ రోడ్ మ్యాప్ ఇచ్చి ఉంటే?ఇప్పటికే బీజేపీ–జనసేన కలిసి ఉమ్మడి కార్యక్రమాలు రూపొందించేవని, అలా జరగలేదంటే.. ఎక్కడో తేడా కొట్టినట్టుగానే భావించాలని అంటున్నారు. అయితే హైకమాండ్‌తో అంతా సెట్ అయిందని.. అది అతి కొద్ది మందికి మాత్రమే దాని మీద క్లారిటీ ఉందంటున్నారు. క్లారిటీ మిస్ అయిన వారు.. తమకు తెలియదని చెప్పలేక.. ఇలా చిర్రుబుర్రులాడడం సహజమేనంటూ సునీల్ మీద సెటైర్లు వేసుకుంటున్నారట కొందరు కమలనాధులు.


# ఏపిలో ఉచిత పథకాల జోరు

**ఖజానా గుల్లవుతున్నా పట్టింపు ఏదీ**
**ఆచరణ సాధ్యం కాని హామీలతో గుల్ల**
**ఖజానాను తోడేస్తున్న ఉచిత పథకాలు**
**పాలకులు ఆత్మవిమర్శ చేసుకోకుంటే పతనమే**

విజయవాడ,ఏప్రిల్25 : ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వడంపై దేశ వ్యాప్తంగా అన్ని స్థాయిలలో చర్చ జరగాల్సి ఉంది. జగన్ తన చేతికి ఎముక లేదన్నట్లుగా చేస్తున్న పందేరాల వల్ల ఖజానా వట్టిపోయింది. ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టమని అధికారును సిఎం జగన్ పదేపదే పురమాయిస్తున్నారు. హామీలు ఇచ్చిన నేతలు అధికారంలోకి వచ్చాక డబ్బులను పందేరం చేస్తూ అభివృద్దిని కుంటుపడేస్తు న్నారు. దాదాపుగగా అన్ని రాష్ట్రాల్లో ఉచిత డబ్బు పంపిణీ అన్నది ఓ నినాదంగా మారింది. ఎపిలో జగన్ చేస్తున్న డబ్బుల పందురం బహుశా దేశంలో ఎక్కడా ఉండదేమో. అధికారం కోసం రాజకీయ పక్షాలు బాధ్యతారహితంగా హామీలు గుప్పిస్తున్నాయి. రాష్ట్రాల్లో ఉచిత హామీలుకాని, ఆచరణ సాధ్యం కాని వాగ్దానాలు అనేకం చేస్తున్నా వాటిని పట్టించుకోవడం లేదు. ప్రస్తుత రాజకీయాలతో పాటు, ఇతర వ్యవస్థలలో వేళ్లూనుకుంటున్న కులం, మతం, ప్రాంతీయ తత్వాలు దేశానికి చాలా ప్రమాద కరమని గుర్తించడం లేదు. కులం, డబ్బు, మతం, నేర స్వభావాలకు పెద్దపీట వేస్తున్నారు.ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసే కన్నా అసాధ్యం అని నేతలు లేదా పాలకులు చెప్పలేక పోతున్నారు. నాయకులంతా నిర్దిష్టంగా చెప్పగలిగి ఉండాలి. అలాగే ఏ స్కీములు వృధా అయినవో వివరించాలి. అలాకాకుండా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న నేపథ్యంలో వాటిని గొప్పగా ప్రకటించుకోవడం సరికాదు. దీంతో ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశం ఉంటుంది. రైతు రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించడం ఏటా జరుగుతోంది. దీనిపై గగతంలోనే ఆర్బిఐ ఓ మారు హెచ్చరించింది. వందల కొద్ది హామీలు ఇచ్చినప్పుడు వాటిని అమలు చేయగలమా లేదా అని అధికారంలోకి వచ్చివారు ఆలోచించడం లేదు. పార్టీతో తమకు ఏమి సంబంధం అని తప్పించుకోవచ్చు. కాని ఎన్నికల్లో ప్రచారం చేసిన విషయాన్ని ప్రజలు మర్చిపోరు అన్నది గుర్తించాలి. ఎపికి ప్రత్యేక హోదాపై ఇచ్చిన హామీ ఆచరణ సాధ్యం కాలేదు. దానిని కప్పిపుచ్చుకునేందుకు బిజెపి నానా తంటాలు పడింది. అది సాధ్యమైనదే అయితే కేంద్రం ఎందుకు ఇవ్వడం లేదన్నది ఆలోచన చేయాలి. తెలంగాణలో దళితులకు పదిలక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. నిజానికి ఇది సాధ్యమయ్యేది కాదు. ఇలా చేయడం వల్ల ఖజానాపై భారం పడుతుంది. దీనిపై కెసిఆర్ ఆలోచన చేయడం లేదు. అలాగని వారిని పక్కన పెట్టాలని కాదు..వారికి ఉద్యోగ, ఉపాధి కోసం ఆలోచన చేయాలి. కులం,మతం, చూడవద్దు, ప్రాంతం, పార్టీ అని చూడకుండా కార్యక్రమాలను మాత్రం ముందుకు తీసుకుని వెళ్లాలి. ఆయా సంక్షేమ పథకాలను గుదిబండగా కాకుండా అబివృద్ధికి ఆనవాళ్లుగా చేయాలి. ఒకప్పుడు ఎన్.టి.ఆర్. రెండు రూపాయలకే కిలో బియ్యం ఇస్తానంటే అప్పటి ఇతర రాజకీయ పక్షాలు ఆయనను తీవ్రంగా విమర్శించాయి. అవే పార్టీలు దానిని కిలో రూపాయికే బియ్యంగా మార్చాయి. ఇది ప్రజలపై ఎంతటి భారాన్నిమోపుతుందో పాలకులు గమనించడం లేదు. ఇలాంటి పథకాలనుఏ పక్న పెట్టాలి. డబ్బుల పందురాన్ని పక్కన పెట్టి అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేయాలి. వనరులును ఉపయోగించి సంపద సృష్టించాలి. అప్పుడే దేశం బాగుపడగలదని సిపిఐ నేత రామకృష్ణ అన్నారు. ఉచిత పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీయవద్దన్నారు.

# స్వరూపనంద ఆగ్రహానికి కారణం ఏంటీ

విశాఖపట్టణం, ఏప్రిల్ 25, విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానంద.. తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అక్కర్లేని పేరు. రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన పీఠాధిపతుల కంటే ఆయనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో రాజశ్యామల యాగాన్ని నిర్వమించడం ప్రభుత్వాలను అధికారంలోకి తీసుకొస్తారని కూడా ఆయన శిష్యులు ప్రచారం చేస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే శారదాపీఠానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. రాష్ట్ర ప్రభుత్వం శారదా పీఠాధిపతికి ఏకంగా ప్రోటోకాల్ కూడా కల్పించింది. అయితే సింహాద్రి అప్పన్న చందనోత్సవం సందర్భంగా స్వరూపానంద స్వామి రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేయడం కలకలం చర్చనీయాంశంగా మారింది. సింహాచలం అప్పన్న చందనోత్సవం సందర్భంగా దర్శనాల కోసం భక్తులు పోటెత్తారు. ఈ క్రమంలో సామాన్య భక్తులు స్వామి వారి దర్శనం చేసుకోడానికి నరకం కనిపించింది. అంతరాలయ దర్శనాలతో సాధారణ భక్తులు విలవిలలాడిపోయారు. ఈ క్రమంలో ఆలయానికి వచ్చిన శారదా పీఠాధిపతి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.సింహాచలం చరిత్రలో దుర్మార్గమైన రోజని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భక్తులను చూస్తే కన్నీళ్లు వస్తున్నాయని శారదా పీఠాధిపతి ఆవేదన వ్యక్తం చేశారు. అప్పన్న దర్శనానికి తాను ఎందుకు వచ్చానా అనిపించిందని అసంతృప్తి వ్యక్తం చేశారు."గతంలో చందనోత్సవ నిర్వహణపై తన సలహాలు అడిగేవారని, ఈ సంవత్సరం అధికారులెవరూ తనను సంప్రదించలేదని... అంతా అధికారులు, పోలీసుల ఇష్టారాజ్యంగా మారిపోయిందని విమర్శించారు. భక్తులకు చేరువగా భగవంతుడు ఉండేలా ఇక్కడ ఏర్పాట్లు చేయలేదన్నారు. ఆరు నెలలకు పైగా సింహాచలం దేవస్థానానికి ఈవో లేకుండా ఇన్‌ఛార్జితో నడుపుతున్నారని అసహనం వ్యక్తం చేశారు.ఒడిశా, ఉత్తరాంధ్ర ప్రజలు ఎంతో విశ్వసించే అప్పన్న స్వామి నిజరూప దర్శనానికి భక్తులు ఎక్కడెక్కడి నుంచో అధిక సంఖ్యలో వచ్చారన్నారు. పోలీసులతో వీఐపీ టికెట్లు అమ్మించారని, వారు ఎవరెవరికి అమ్మారో తెలియదంటూ వ్యాఖ్యానించారు. భక్తులపై ఏమాత్రం కనికరం లేకుండా యంత్రాంగం ఇష్టారీతిన వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భాలయాన్ని చూస్తే భయం వేసిందని, పోలీసులు, జనాలతో ఏమాత్రం ఆచారం, మడి లేకుండా పోయాయని, చాలా దారుణమని అభిప్రాయపడ్డారు.చిన్న పిల్లలతో వచ్చిన భక్తులు కొండ కింది వరకు ఉన్నారని, అసలు క్యూలైన్లలో కదలికే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పన్న పేదల దేవుడని, వీఐపీ దర్శనాలకు ప్రాధాన్యం కల్పించి పేదలకు భగవంతుడిని దూరం చేయడం సరికాదని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.విశాఖ శారదా పీఠాధిపతి ఆక్రోశానికి అసలు కారణాలు వేరే ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. గత కొంత కాలంగా మునుపటి ప్రాధాన్యత లభించడం లేదనే భావన శారదా పీఠాధిపతిలో ఉందని ప్రచారం జరుగుతంది. 2017–18 నుంచి ఏటా విశాఖ శారదా పీఠం వార్షికోత్సవ కార్యక్రమాలకు జగన్మోహన్ రెడ్డి వీలైనపుడల్లా హాజరవుతున్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పటి నుంచి తరచూ స్వామి వారి దర్శనం చేసుకుంటున్నారు.ముఖ్యమంత్రిని శారదా పీఠానికి దగ్గర చేయడంలో సిఎంఓలో ఉన్న కొంతమంది కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిని రాజకీయంగా ఇరకాటంలో పెట్టేందుకు మతపరమైన అంశాలతో రాజకీయం నడిచింది. ముఖ్యమంత్రి సైతం హిందు మత విశ్వాసాలపై తనకు నమ్మకం ఉందని పలు సందర్భాల్లో ప్రకటిస్తూ వచ్చారు. ఈ క్రమంలో స్వామిజీలు, పీఠాధిపతులతో అధికారంలోకి వచ్చిన తొలి నాళ్లలో ఎక్కువగా సమావేశం అయ్యేవారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆలయాల్లో దాడులు జరిగిన సమయంలో హిందు మత విశ్వాసాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి నిరూపించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఈ క్రమంలో 2019కు ముందు ధ్వంసమైన ఆలయాలను పునర్నిర్మించే పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.మరోవైపు విశాఖ శారదాపీఠానికి ప్రాధాన్యత ఇవ్వడం మిగిలిన హిందు ధార్మిక సంస్థల్లో అసంతృప్తి నెలకొంది. వీటిని కూడా ప్రభుత్వం పెద్దగా పట్టించుకోలేదు. ఇటీవల జరిగిన ఐఏఎస్ అధికారుల బదిలీల్లో విశాఖ జిల్లా కలెక్టర్‌గా వెళ్లిన మల్లిఖార్జున విధుల్లో చేరిన తర్వాత శారదా పీఠాధిపతిని సంప్రదించకపోవడం ఆయనకు ఆగ్రహం కలిగించినట్లు ప్రచారం జరుగుతోంది. దీనికి తోడు గతంలో మాదిరి ఉన్నతాధికారుల నుంచి స్పందన లేకపోవడం కూడా స్వామిజీకి ఆగ్రహానికి కారణమైనట్లు తెలుస్తోంది. విశాఖ శారదా పీఠం వార్షికోత్సవానికి ముఖ్యమంత్రి హాజరవుతారని కొద్ది నెలల క్రితం విస్తృత ప్రచారం జరిగంది.ముఖ?యమంత్రి రాక సందర్భంగా శారదా పీఠం పరిసర ప్రాంతాలను కూడా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ముఖ్యమంత్రి పర్యటనకు కొద్ది గంట ముందు అనూహ్యంగా కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. ముఖ్యమంత్రి విశాఖ వెళ్లకపోవడం కూడా స్వామిజీ అసంతృప్తికి కారణంగా చెబుతున్నారు. శారదా పీఠం నుంచి చేసిన సిఫార్సులను సిఎంఓ అధికారులు పరిగణలోకి తీసుకోకపోవడం కూడా మరో కారణంగా చెబుతున్నారు. గతంలో మాదిరి అధికార వర్గాల్లో ప్రాధాన్యత, స్పందన లభించకపోవడంతోనే చందనోత్సవం సందర్భంగా ఆ అక్కసు బయటపెట్టారని ప్రచారం జరుగుతోంది.మరోవైపు చందనోత్సవ ఏర్పాట్లపై బహిరంగంగా ఆగ్రహం వ్యక్తం చేసిన శారదా పీఠాధిపతి ఆ తర్వాత మరో వీడియోలో వివరణ ఇచ్చారు. ప్రభుత్వానికి చెడ్డపేరు రాకూడదనీ, తప్పంతా అధికారులదే అని అందులో వివరణ ఇచ్చారు. 'చందనోత్సవం నిర్వహణలో వైఫల్యానికి కారణం అధికారులు, పోలీసులే అని, పెద్ద క్షేత్రాన్ని ఇన్‌ఛార్జితో నడపడం తప్పని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని తప్పు పట్టాలన్నది తన ఉద్దేశం కాదని, అధికారులను ప్రభుత్వం నియమిస్తుందని, వారు చిత్తశుద్ధితో పనిచేయాలని, వారి తప్పిదం వల్ల భక్తుల్లో ప్రభుత్వానికి చెడ్డపేరు రాకూడదని చెప్పుకొచ్చారు.సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు సంక్షేమం విషయంలో చాలా చక్కగా, నిస్వార్థంగా పనిచేయడాన్ని అభినందిస్తున్నానని, దేవాదాయశాఖ పరిస్థితే బాగోలేదని, అధికారులు సరిగా పనిచేయడం లేదన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టాలనే కొండపై అలా మాట్లాడానని చెప్పారు



## ఇటువంటి మంచిపని ఒక్కటైనా చేశావా జగన్?!

మంత్రాలయంటీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర మంత్రాలయంలో మంగళవారం కొనసాగింది. లోకేష్ మాట్లాడుతూ కరువుసీమలో సాగు, తాగునీరు అందించేందుకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పడిన కష్టం అడుగడుగునా సాక్షాత్కరిస్తోంది. మంత్రాలయం నియోజకవర్గం గవిగట్టు శివార్లలో పులికనుమ బ్రాంచి కెనాల్ ఎడారిలో ఒయాసిస్సులా నీళ్లతో కళకళలాడుతూ కన్పించింది. తుంగభద్ర ఎల్ఎల్ సి కెనాల్ కు నీరు నిలిపివేసినపుడు ప్రత్యామ్నాయ సాగునీటి వనరుగా కోసిగి మండలం పులికనుమ వద్ద రూ. 261కోట్లతో చేపట్టిన ఎత్తిపోతల పథకాన్ని గత టిడిపి ప్రభుత్వ హయాంలో పూర్తిచేశారు. దీనిద్వారా 64 గ్రామాలకు తాగునీరు, 26వేల ఎకరాలకు సాగునీరు అందించేలా డిజైన్ చేశారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దోచుకోవడం, దాచుకోవడం తప్ప రాయలసీమ ప్రజల కళ్లలో ఆనందం చూసేలా ఒక్క పనైనా చేశావా జగన్మోహన్ రెడ్డీ అని నిలదీసారు.

# 5.శాతం రాయితీ తో నెలాఖరు లోగా పన్నులు చెల్లించండి

**--రవి చంద్రా రెడ్డి మున్సిపల్ కమిషనర్**




నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 25 విభారె న్యూస్ '– పట్టణంలో ఈ నెలాఖరులోగా పన్నులు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. నెలాఖరు లోగా పన్నులు చెల్లించిన వారికి 5 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. పన్నులు చెల్లించేందుకు కేవలం ఐదు రోజులు మాత్రమే గడువు ఉందన్నారు. ప్రజలు మున్సిపల్ కార్యాలయం లో ఉన్న కౌంటర్ల యందు పన్నులు చెల్లించాలని ఆయన కోరారు.

## మహానందిలో అర్చకులకు శిక్షణ తరగతులు.

నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 25 విభారె న్యూస్ :-. మహానంది క్షేత్రంలో అర్చకులకు ఈనెల 26 నుండి 27వ తేదీ సాయంత్రం వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు మహానంది దేవస్థానం ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా లో ఉన్నటువంటి అన్ని ఆలయాల అన్ని ఆ గమము ల అర్చకులకు అర్చక ట్రైనింగ్ అకాడమీ ఆధ్వర్యంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు మహానంది క్షేత్రంలోని పోచ బ్రహ్మానంద రెడ్డి భవనంలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి అర్చక డైరెక్టర్ వేదాంత గోపాల చక్రవర్తి. మరియు అర్చక చీఫ్ కోఆర్డినేటర్ వి ఎం శర్మ. శిక్షణ తరగతులకు హాజరవుతున్నట్లు ఈవో తెలిపారు.



# నంద్యాల పట్టణం వైఎస్ నగర్ లో 1కోటి 60లక్షల పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంపీ...




నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 25 విభారె న్యూస్ :-నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 38వ వార్డు వైయస్ నగర్ లో 1కోటి 60లక్షల అభివృద్ధి పనులను కౌన్సిలర్ సావిత్రమ్మ మరియు జిల్లా కల్చరల్ వింగ్ అధ్యక్షులు టీవీ రమణ ఆధ్వర్యంలో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి మంగళవారం నాడు ప్రారంభించారు. వైయస్ నగర్ లో 80 లక్షల వ్యయంతో నిర్మించిన మెయిన్ డ్రైన్ ను ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే 80 లక్షలతో సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేపట్టడం జరిగింది. నంద్యాల పట్టణంలో అభివృద్ధి జరగడంలేదని కాకమ్మ కబుర్లు చెబుతున్నామని టిడిపి నాయకులు విమర్శించడం తగదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కేవలం 38 వ వార్డులో చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా కస్తూర్బా గాంధీ జనరల్, మైనారిటీ పాఠశాలలు నాడు నేడు పనుల కింద ఆధునికరించడం జరిగిందని తెలిపారు. ఉర్దూ పాఠశాల నిర్మాణం చివరి దశలో ఉన్నాయని, అలాగే వైయస్ నగర్ లో నూతనంగా ఒక కోటి 20 లక్షల వ్యయంతో అర్బన్ హెల్త్ సెంటర్ ను నిర్మిస్తున్నామని తెలిపారు. కేవలం ఒక్క వార్డులోనే ఇంత అభివృద్ధి సాధించామంటే పట్టణంలో ఉన్న అన్ని వార్డులలో ఎంత అభివృద్ధి చేశామో తెలుసుకోవాలని, అనవసరంగా తమను విమర్శించే టిడిపి నాయకులు గ్రహించాలన్నారు. అవసరమైతే వారు అభివృద్ధి పనులను పరిశీలించాలని కోరారు. అభివృద్ధి జరగలేదని అనవసర వ్యాఖ్యలు చేయడం సరి కాదన్నారు. . నాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి, శిల్పా మోహన్ రెడ్డి మంత్రిగా ఉన్న సందర్భంలో వైయస్ నగర్ ను ఏర్పాటు చేసి 6500 మందికి ఇళ్ల పట్టాలు, రెండు వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేడు వైయస్ నగర్ లో తమ హయాంలో అనేక అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. అభివృద్ధి పనులు చేపట్ట లేదని విమర్శించినవారు నేటికి చేసిన పనులను పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాంశావళి, మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చిమ్మా నాగన్న, అంకాళయ్యఅన్వార్ బాషా,నరసింహ రావు,వెంకటస్వామి శెట్టి, బాబురావు,సోమశేఖర్,జకీర్,కృష్ణ రెడ్డి,ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


# దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతున్న మోడీని గద్దె దించుదాం

**ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపుదాం**

**-దేశాన్ని కాపాడుకుందాం- సిపిఐ**

బద్వేలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాలనలో పూర్తిగా విఫలమయ్యాయని ప్రజలు వచ్చే ఎన్నికల్లో మోడీ జగన్ లకు తగిన బుద్ధి చెబుతారని సిపిఐ బద్వేలు ఏరియా కార్యదర్శి కె జకరయ్య పేర్కొన్నారు సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా మంగళవారం బద్వేలు మండల సమితి ఆధ్వర్యంలో రూరల్ ప్రాంతం లోని నక్కల గండి విజయరామపురం కొట్టాలు తిమ్మరాజు పల్లె గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఇంటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ"ప్రచార బేరి"కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఏరియా కార్యదర్శి జకరయ్య గారు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వస్తే ప్రధానమంత్రి మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేశారన్నారు విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెలికి తీసి పేదల అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తానని హామీ ఇచ్చారని మరి ఆ హామీ ఏమైందని వారు ప్రశ్నించారు మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి చేస్తున్న ద్రోహం దారుణం అన్నారు పోలవరం నిధులు రైల్వే జోన్ రాజధాని నిర్మాణం ప్రత్యేక హోదా రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ పార్లమెంటు సాక్షిగా విభజన చట్టంలో ఇచ్చిన హామీలు వీటిలో ఏ ఒక్క దానిని అమలు చేయకుండా పైగా రాష్ట్రానికి ఆయువు పట్టులాంటి విశాఖ ఉక్కును ఆదానికో అంబానీకో కట్ట పెట్టడానికి కేంద్రం కుట్ర చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దాసోహం అంటున్నదని వారు మండిపడ్డారు సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ బద్వేల్ రూరల్ కార్యదర్శి నాగ దాసరి ఇమ్మానుయేలు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ప్రతి వ్యక్తి గుంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయవలసిన సమయం ఆసన్నమైందని లేదంటే మనందరి భవిష్యత్తు చీకటిమయం అయిపోతుందని నాడు అనేక మంది త్యాగధనులు బ్రిటిష్ వలస పాలనను ఎదిరించి తరిమికొట్టి మనకు స్వాతంత్రం తెచ్చారు నేడు అదే స్వాతంత్రం పెను ప్రమాదంలో పడింది దానిని కాపాడుకోవాల్సిన మనం ఆనాటి జాతీయ ఉద్యమ స్ఫూర్తితో మళ్ళీ ఉద్యమించాల్సిన సమయం వచ్చిందన్నారు ఉమ్మడి సంపదగా ఉన్న బ్యాంకుల్ని మనం కట్టిన పనులతో నిర్మించిన ప్రభుత్వ రంగ పరిశ్రమల్ని ఓడరేవుల్ని ఆఖరికి మన అందరికీ అన్నం పెట్టే వ్యవసాయాన్ని సైతం కార్పొరేట్లకు దారాదుత్వం చేస్తుంది మోడీ ప్రభుత్వం మోడీ అండదండలతో ఆదాని ఏ విధంగా ప్రపంచాన్ని మోసం చేసి లక్షల కోట్లు కొల్లగొట్టాడో హిండెన్ బర్గ్ నివేదిక బట్టబయలు చేసింది అయినా దానిమీద విచారణకు అంగీకరించకుండా ఆదానిని ఈ కేంద్ర ప్రభుత్వం వెనకేసుకు వస్తుంది

## 13 వ వార్డు సచివాలయం అకస్మిక తనిఖీ




నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 25 విభారె న్యూస్ :- నంద్యాల పట్టణంలో మంగళవారం నాడు 13 వ వార్డు సచివాలయం ను మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ అకస్మిక తనిఖీ చేశారు. అటెండెన్స్. స్పందన గురించి . క్లాప్ యూజర్ ఫీ సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు .సిబ్బందిని క్షేత్రస్థాయిలో పర్యటించి క్లాప్ యూజర్ చార్జీలు వసూలు చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## మహనంది క్షేత్రములో ఆది శంకరాచార్యుల జయంతి కి దూప దీప నైవేద్యం కరువు

**శంకరులు లేక పోతే**

**- ఈ రోజు మనకు సనాతన ధర్మం లేదు**

నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 25 విభారె న్యూస్ :- నంద్యాల జిల్లా మహనంది దేవస్థానం యందు శ్రీ శ్రీ జగద్గురు ఆది శంకరాచార్యుల జయంతి సందర్భంగా దూప దీప నైవేద్యాలకు కరువు అయిందని భక్తులు వాపోతున్నారు. అధికారులు ఎలాంటి జయంతి వేడుకలు చేయ లేదని పలువురు భక్తులు విమర్శించారు. 1) తల్లి ఆర్యాంబ మరణించినప్పుడు సన్యాసియైన తాను 2) అమ్మకు ఉత్తరక్రియలు చేయకూడదని తన కంటి నుండి అగ్నిని సృష్టించి , ఆమె చితికి నిప్పు రాజిల్ల జేస్తారు. 3) తన అనుపమానమైన శక్తితో మూకాంబిక, కోటచాద్రి, తిరుమల, పూరీ, ద్వారక మొదలైన క్షేత్రాలను అత్యంత మహిమాన్విత క్షేత్రాలుగా తీర్చిదిద్దుతారు శంకరులు. 4) భక్తి, జ్ఞాన, వైరాగ్యములతో మానసికోత్థానం కోసం, హిందూ మత శాఖల, పీఠాల ఐక్యత కోసం ఉనికి కోసం అద్వైత సిద్ధాంతాన్ని ప్రచారం చేశారు. 5) ఎందరో పండితులు, విమర్శకులను ఒప్పించి దేశ వ్యాప్తంగా6) పంచాయతన పద్ధతిలో పీఠాలు, మఠాలు, క్షేత్రాలు స్థాపించారు. సాక్ష్యాత్తు కైలాస శంకరుడు – కాలడి శంకరులుగా ఈ భూమి మీదకు అవతరించారు. అలాంటి వారిని గుర్తించక పోవడం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు



# ఏజెంట్ నుంచి ఐటెం బాంబ్.. సాంగ్ అదిరింది..!




అక్కినేని హీరో ఏజెంట్ సినిమా విడుదలకు సిద్ధమైంది. ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా అయిపోయింది. మరో రెండు రోజుల్లో ఈ సినిమా ఫ్యూచర్ తెలియనుంది. ఇలాంటి సమయంలో సినిమా నుంచి ఓ క్రేజీ సాంగ్ విడుదల చేశారు. అదే ఐటెం సాంగ్. ఈ సాంగ్ కోసం ప్రేక్షకులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నారు. ఈ పాటలో బాలీవుడ్ హాట్ బ్యూటీ ఊర్వశీ రౌతలా నటించడం విశేషం.ఇటీవల అఖిల్ ఊర్వశి రౌతేలా ఐటెమ్ సాంగ్ చేస్తున్న సెట్ నుండి లీక్ అయిన ఫోటోలు వైరల్ గా మారాయి. అప్పటి నుంచి ఈ పాట మీద మరింత బజ్ పెరిగింది. 'వైల్డ్ సాలా' అంటూ సాగేపాట చూడటానికి రెండు కళ్లు సరిపోయేలా లేవు.ఊర్వశి అందాలకు అఖిల్ స్టెప్పులకు కుర్రాళ్లు థియేటర్ లో గంతులు వేయడం ఖాయం. మాంచి మాస్ పాట అంటూ ఇప్పటికే అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. ఈ సాంగ్ ఏదో పబ్ లేదదంటే బార్ బ్యాక్ డ్రాప్ లో సాగుతున్నట్లుగా కనిపిస్తోంది. సినిమా విడుదలయ్యాక అసలు క్లారిటీ వస్తుంది.మూవీ విడుదలకు దగ్గరపడుతున్న సమయంలో ఈ పాట విడుదల చేసి ప్రేక్షకులను ఆకర్షించడానికి ఇప్పుడు దీనిని విడుదల చేయడం విశేషం. ఈ పాట కోసమైనా ప్రేక్షకులు థియేటర్ కి క్యూ కట్టే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ నెల 28న రాబోయే ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి వారి అంచనాలను అందుకుంటుందో లేదో చూడాలి.ఇదిలా ఉంటే ఈ సినిమా కోసం అఖిల్ చాలానే కష్టపడ్డాడు.ఈ సినిమా కోసం సిక్స్ ప్యాక్ కూడా చేశాడు. బరువు పెరిగాడు. భయంకరమైన డైట్ ఫాలో అయ్యాడు. అతని కష్టం ఇటీవల విడుదలైన సినిమా ట్రైలర్ లో స్పష్టంగా కనపడుతోంది.ఇక సినిమాలో అఖిల్ సరసన సాక్షి వైద్య నటిస్తోంది. పాన్ ఇండియా లెవల్లో విడుదల చేసిన ఈ సినిమా స్పై థ్రిల్లర్ జోన్ లో తెరకెక్కించారు. ఈ మూవీలో మళయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి కూడా నటించడం విశేషం. ఇప్పటికే.. ట్రైలర్ విడుదల కాగా అందులో అఖిల్ డైలాగ్ డెలివరీ లుక్ అక్కినేని అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది.


# అల్లరి నరేష్ మరో డేరింగ్ స్టెప్..!



అల్లరి సినిమాతో హీరోగా పరిచయమైన ఈవీవీ వారసుడు నరేష్ ఆ సినిమా నుంచి అల్లరిని తన ఇంటి పేరుగా చేసుకున్నాడు. అప్పటి నుంచి దాదాపు రెండు దశాబ్దాలుగా ప్రేక్షకులను మెప్పిస్తూ వచ్చిన నరేష్ నాంది సినిమాతో కొత్త టర్న్ తీసుకున్నాడు. ఇన్నాళ్లు కామెడీ సినిమాలతో మెప్పించిన అల్లరోడు ఇక మీదట నో కామెడీ ఓనీల్ సీరియస్ అనేస్తున్నాడు. నాంది హిట్ అవడంతో ఆ తర్వాత మారేడుమిల్లి ప్రజానీకం కూడా అదే పంథాలో తీశాడు. అయితే ఆ సినిమా నిరాశపరచింది.అయితే మరోసారి నాంది డైరెక్టర్ తో ఉగ్రం అంటూ వస్తున్నాడు. రీసెంట్ గా రిలీజైన ఉగ్రం ట్రైలర్ సినిమా పై ఆసక్తి కలిగేలా చేసింది. ఇక ఇదిలా ఉంటే అల్లరి నరేష్ తన నెక్స్ట్ సినిమా మరింత వైల్డ్ గా చేయబోతున్నాడని టాక్. సోలో బ్రతుకే సో బెటర్ సినిమా డైరెక్టర్ సుబ్బు డైరెక్షన్లో నరేష్ ఒక సినిమా ఫిక్స్ చేసుకున్నాడు. ఈ సినిమా 1980 బ్యాక్ డ్రాప్ లో కథ ఉంటుందట. సినిమాలో నరేష్ రౌడీగా నటిస్తున్నాడని టాక్. హీరో పాత్ర ఫుల్ లెంగ్త్ రౌడీ షేడెడ్ గా ఉంటుందట.నాంది నుంచి సినిమాల విషయంలో తన ఆలోచన మార్చుకున్న అల్లరి నరేష్ ఉగ్రం హిట్ పడితే ఇక మీదట అన్ని సినిమాలు అదే తరహాలో చేయాలని చూస్తున్నాడు. అఫ్కోర్స్ నరేష్ కామెడీ టైమింగ్ అంటే ఇష్టపడే అతని ఫ్యాన్స్ ఆయన కామెడీ సినిమాలు కూడా చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు కానీ నరేష్ మాత్రం మైండ్ లో ఫిక్స్ అయ్యి బ్లైండ్ గా మాస్ సినిమాలను చేయాలని చూస్తున్నాడు.రౌడీగా అల్లరి నరేష్ డేరింగ్ అటెంప్ట్ అని చెప్పొచ్చు. సినిమాకో కొత్త హీరో వస్తున్న టైం లో యువ హీరోలంతా కూడా తమని తాము ప్రూవ్ చేసుకోవాలని తెగ ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో అల్లరి నరేష్ తన అల్లరి సినిమాలను పక్కన పెట్టి సీరియస్ కథలను చేస్తున్నాడు. మరి ఈ చేంజ్ ఓవర్ నరేష్ కెరీర్ కు ఎంతవరకు ప్లస్ అవుతుంది అన్నది చూడాలి.

# రవితేజ కాలేజీ మల్టీస్టారర్.. లిస్టులో ముగ్గురు?

మాస్ మహారాజ రవితేజ గతేడాది 'ధమాకా' సినిమాతో సైలెంట్ వచ్చి సూపర్ డూపర్ హిట్టు కొట్టాడు. ఈ ఏడాది ఓపెనింగ్ కూడా హిట్టు తోనే మొదలు పెట్టాడు. బ్లాక్ బస్టర్ హిట్టుగా నిలిచిన వాల్తేరు వీరయ్య సినిమాలో మెగాస్టార్ చిరంజీవి పక్కన నటించి మంచి మార్కులే కొట్టేశాడు. ఈ రెండు చిత్రాలు హిట్టవడంతో అతడి తర్వాతి చిత్రం కూడా బ్లాక్ బస్టర్ హిట్టుగా నిలుస్తుందని అంతా భావించారు.ఈ క్రమంలోనే రావణాసుర చిత్రంపై రవితేజ చాలా ఆశలు పెట్టుకున్నాడు. సినిమా కథే తనను నిలబెడుతుందనుకొని పెద్దగా ప్రమోషన్లు కూడా చేయలేదు. సైలెంట్ గా వచ్చే హిట్టు కొట్టాలనుకున్న ఈయనకు గట్టి దెబ్బే తగిలింది. ఏప్రిల్ 7వ తేదీన విడుదలైన ఈ చిత్రం డిజాస్టర్ గా నిలిచింది. ఈ క్రమంలోనే ఆయన నెక్స్ట్ సినిమాకు ప్లాన్ చేస్తున్నారు.కలర్ ఫొటో సినిమా ఫేమ్ సందీప్ రాజ్ దర్శకత్వంలో మాస్ మహారాజ్ ఓ సినిమా చేయబోతున్నట్లు తెలుస్తోంది.అయితే ఈ చిత్రంలో రవితేజ.. మధ్య వయస్కుడైన కాలేజీ లెక్చరర్ గా కనిపించబోతున్నారట. అయితే ఈయనతో పాటు ఈ సినిమాలో మరో కీలక పాత్ర పోషించేందుకు మరో యంగ్ హీరోను కూడా తీసుకోబోతున్నారట.సిద్ధు జొన్నలగడ్డ శర్వానంద్ నిఖిల్ లేదా మరెవరినైనా తీసుకుంటే బాగుంటుందని డైరెక్టర్ సందీప్ రాజ్ భావిస్తున్నారట. రవితేజ పక్కన నటించబోయే ఆ యంగ్ హీరో ఎవరో తెలియాలంటే మాత్రం ఇంకా కొంత కాలం ఆగాల్సిందే. రవితేజ కాలేజీ లెక్చరర్ గా కనిపించబోతున్నారంటే ఆయన ఫ్యాన్స్ తెగ ఎగ్జైట్ అవుతున్నారు. అలాగే కలర్ ఫోటో దర్శకుడితో మాస్ మహారాజా చిత్రం వస్తే కచ్చితంగా హిట్టవుతుందని అంతా భావిస్తున్నారు.రావణాసుర చిత్రం ఫ్లాప్ గా నిలవడంతో తెగ నిరాశతో ఉన్నాడు రవితేజ. ఈ సారి ఎలాగైనా సరే కచ్చితంగా హిట్టు కొట్టాలనే కసితో ఉన్నాడు. ఈ క్రమంలోనే డైరెక్టర్ సందీప్ రాజ్ ఓ కథతో రావడం అది రవితేజకు నచ్చి ఓకే చెప్పడంతో సినిమా లాక్ అయింది. ఇంకా కొంత కాలం ఆగితే తప్ప ఈ చిత్రంలో నటీనటులు ఎవరనేదానిపై క్లారిటీ రాదు.



# ధోనీకి ఎలాంటి ఫీల్డింగ్ పెట్టాలి... చాట్‌జీపీటీ ఏం చెప్పిందంటే?



మహేంద్ర సింగ్ ధోనీ క్రికెట్ మైండ్ మామూలుది కాదు. బయటకు కూల్ అండ్ కామ్‌గా కనిపించినా.. లోపల చాలా లెక్కలు, చిక్కులు ఉంటాయి అంటుంటారు. ప్లేయర్ మైదానంలోకి దిగుతుండటం ఆలస్యం.. అతనికి తగ్గ ఫీల్డ్ సెట్టింగ్, బౌలింగ్ లెక్కలు వేసేస్తుంటారు. అలాగే ధోనీని ఔట్ చేయడానికి ప్రత్యర్థులు కూడా సర్వ ప్రయత్నాలు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో లేటెస్ట్ సెన్సేషన్ చాట్ జీపీటీ ఈ విషయంలో ఏమంటుందో చూద్దాం.మహేంద్రుడు వికెట్ల వెనుక ఉన్నా, వికెట్ల ముందు ఉన్నా.. అతని అప్రోచ్ మరో రేంజిలో ఉంటుంది. అందుకేనేమో చాట్ జీపీటీ కూడా కీపింగ్, బ్యాటింగ్ అంటూ రెండు రకాలుగా విభజించి ధోనీకి తగ్గ ఫీల్డ్ సెట్టింగ్ ఇదే అని చెప్పింది.ధోనీ కీపింగ్ చేస్తున్నప్పుడు.. కొత్త బ్యాటర్ క్రీజులోకి వస్తే ఒక స్లిప్, గల్లీ, షార్ట్ లెగ్‌ను పెడతాడట. అలాగే పుల్, హుక్ షాట్లను అడ్డుకోవడానికి డీప్ స్క్వేర్ లెగ్, డీప్ ఫైన్ లెగ్‌ను ఏర్పాటు చేస్తాడట. లాఫ్టెడ్ షాట్లను అడ్డుకోవడానికి లాంగ్ ఆన్, లాంగ్ ఆఫ్ కచ్చితంగా ప్రిఫర్ చేస్తాడట.బ్యాటింగ్‌కి వచ్చినప్పుడు ధోనీ కోసం ప్రత్యర్థులు.. డీప్ మిడ్ వికెట్, డీప్ స్క్వేర్ లెగ్‌లో ఫీల్డర్లు ఉండేలా చూసుకుంటారట. పుల్, హుక్ షాట్లు ఆడకుండా చూసుకునేలా ఆ ఏర్పాటు ఉంటుందట. అలాగే లాఫ్టెడ్ షాట్లను కట్ చేయడానికి లాంగ్ ఆఫ్, లాంగ్ ఆన్‌ను తీసుకుంటారట. వీటితోపాటు డ్రైవ్స్, కట్‌ను నియంత్రించడానికి బ్యాక్‌వర్డ్ పాయింట్, కవర్, మిడ్ ఆఫ్‌లో ఫీల్డర్‌లను పెడతారట.అయితే ధోనీ మ్యాచ్ పరిస్థితులకు తొందరగా అలవాటు పడతాడని, వెంటనే అంచనా వేసి ఫీల్డింగ్‌ను, బ్యాటింగ్‌ను మార్చేస్తాడని చాట్ జీపీటీ అంటోంది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190